1st Year Happy Work Anniversary.

షణ్ముఖ

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు    తెలుగు దినపత్రిక

RNI : APTEL / 2023 / 89152

Good for Health
Best for Readers
THE POWER OF RK PEN

సంపుటి : 2 సంచిక : 177 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ సోమవారం 19 మే 2025 పేజీలు 8 : వెల 3/-ఒంగోలు

VOLUME : 02 ISSUE : 177 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE M0nday 19 May 2025 PAGES : 8 PRICE : 3/-

## భారత సైన్యానికి కీలక అధికారాలు అప్పగించిన కేంద్ర ప్రభుత్వం

త్రివిధ దళాలకు అత్యవసర ఆయుధ కొనుగోలు అధికారాల మంజూరు

సుమారు రూ.40,000 కోట్ల బడ్జెట్‌కు రక్షణ కొనుగోళ్ల మండలి ఆమోదం

ఆయుధ నిల్వల భర్తీ, ఆధునిక ఆయుధాల సమీకరణే ప్రధాన లక్ష్యం

పాక్‌తో ఉద్రిక్తతలు, ఆపరేషన్ సిందూర్ లో వ్యూహాత్మక విరామం నేపథ్యంలో ఈ నిర్ణయం

40 రోజుల్లో ఒప్పందాలు ఖరారు, ఏడాదిలోగా ఆయుధాల డెలివరీ పూర్తి



(షణ్ముఖ వెలుగు, ఢిల్లీ,మే 18)

పాకిస్థాన్ తో ఇటీవలి ఉద్రిక్తతలు, ఆపరేషన్ సిందూర్ ఇంకా కొనసాగుతుండడం వంటి అంశాల నేపథ్యంలో... కేంద్ర ప్రభుత్వం సాయుధ బలగాలకు కీలక అధికారాలను అప్పగించింది. అవసరమైన ఆయుధాలు కొనుగోలు చేసేందుకు ఆర్మీకి ప్రత్యేక అధికారాలు ఇచ్చింది. సుమారు రూ.40,000 కోట్ల పరిమితితో అత్యవసర ఆయుధ సేకరణ (ఎమర్జెన్సీ ప్రొక్యూర్‌మెంట్ - ఈపీ) అధికారాలను త్రివిధ దళాలకు కల్పిస్తూ రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ నేతృత్వంలోని రక్షణ కొనుగోళ్ల మండలి (డీఏసీ) కొద్ది రోజుల క్రితమే ఆమోదముద్ర వేసినట్లు అధికారులు వెల్లడించారు.

ఈ తాజా నిర్ణయం (ఈపీ-6) ద్వారా ఆర్మీ, వైమానిక దళం (ఐఏఎఫ్), నౌకాదళం తమ ఆయుధ నిల్వలను మరింత బలోపేతం చేసుకోవడంతో పాటు, ఖాళీ అయిన వాటిని తిరిగి భర్తీ చేసుకోనున్నాయి. గతంలో తూర్పు లధఖ్‌లో చైనాతో సైనిక ఘర్షణల సమయంలో తొలి నాలుగు దఫాలుగా, ఉగ్రవాద నిరోధక కార్యకలాపాల కోసం ఐదో దఫా అత్యవసర కొనుగోలు అధికారాలను ప్రభుత్వం మంజూరు చేసింది. ఈ ఆరో విడత అధికారాల కింద, సాయుధ దళాలు సాధారణంగా అనుసరించే సుదీర్ఘమైన సేకరణ ప్రక్రియలకు బదులుగా, వేగవంతమైన పద్ధతిలో ఒక్కొక్కటి రూ.300 కోట్ల విలువైన బహుళ ఒప్పందాలను ఖరారు చేసుకోవచ్చు. ఈ కొనుగోళ్లను మూలధన, రెవెన్యూ పద్దుల కింద చేపట్టే వెసులుబాటు కల్పించారు. "ఒప్పందాలను 40 రోజుల్లోగా -మిగతా 2లో

## ప్రధాని మోదీతో ఏపీ మంత్రి లోకేశ్ భేటీ

(షణ్ముఖ వెలుగు, ఢిల్లీ,మే 18)

ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో రాష్ట్ర మంత్రి, తెదేపా ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ శనివారం దిల్లీలో సమావేశమయ్యారు. సతీమణి బ్రాహ్మణి, కుమారుడు దేవాంశ్‌తో కలిసి రాత్రి 7.20 గంటలకు ప్రధాని అధికార నివాసం 7-లోకకల్యాణ్ మార్గ్‌కు వెళ్లిన లోకేశ్ రాత్రి 9.30 వరకు ప్రధానితో సుదీర్ఘంగా భేటీ అయ్యారు. కేంద్రం, రాష్ట్రంలో ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రధాని మోదీ తొలిసారి ఈ ఏడాది జనవరి 8న అనకాపల్లి జిల్లా పూడిమడకలో ఎన్‌టీపీసీ గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్టు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొనడానికి వచ్చారు. ఈ నెల 2న అమరావతి పునర్నిర్మాణ పనుల ప్రారంభోత్సవానికీ హాజరయ్యారు. ఈ రెండు సందర్భాల్లోనూ తనకు స్వాగతం పలికిన లోకేశ్‌ను.. దిల్లీకి వచ్చినప్పుడు తనను ఎందుకు కలవలేదని ఆరా తీశారు. ఈసారి వచ్చినప్పుడు కలవాలని ప్రత్యేకంగా చెప్పారు. ఈ నేపథ్యంలో మంత్రి లోకేశ్ ప్రధానమంత్రి అపాయింట్‌మెంట్ తీసుకొని శనివారం సాయంత్రం -మిగతా 2లో



## నిధుల మంజూరు..పాక్‌కు ఐఎంఎఫ్ నిబంధనలు

(షణ్ముఖ వెలుగు, ఢిల్లీ,మే 18)

పాకిస్థాన్‌కు 1 బిలియన్ డాలర్ల నిధులు (దాదాపు రూ.8,540 కోట్లు) మంజూరుకు అంతర్జాతీయ ద్రవ్య నిధి ఆమోదం తెలిపిన విషయం తెలిసిందే. ఈ నిధులను మంజూరు చేయడానికి ఐఎంఎఫ్ పలు షరతులు విధించింది. అంతే కాకుండా భారత్‌తో ఉద్రిక్తతలు ఇంకా పెంచుకోవడం వల్ల పాక్‌కే ఎక్కువ సమస్యలు వస్తాయని చురకలు అంటించింది. ఈ ఘర్షణలు దేశంలో ఆర్థిక, బాహ్య సంస్కరణల లక్ష్యాలకు ముప్పు కలిగిస్తాయని హెచ్చరించింది. ఇరుదేశాల మధ్య ఉద్రిక్తతల వల్ల స్టాక్ మార్కెట్ మొదట నష్టాల్లోకి వెళ్లినప్పటికీ..ప్రస్తుతం స్థిరంగా ఉన్నాయని ఐఎంఎఫ్ నివేదికలు పేర్కొన్నాయి.ఐఎంఎఫ్ ఇస్తున్న నిధులను పాక్ అభివృద్ధికి కాకుండా ఉగ్రవాదులను పోషించడానికి వినియోగిస్తోందని భారత్ ఇటీవల ఆరోపించింది. ఆపరేషన్ సిందూర్‌లో ధ్వంసమైన ఉగ్రవాద స్థావరాలను పునర్నిర్మించడానికి జైషే మహ్మద్ చీఫ్ మసూద్ అజార్‌కు రూ.14 కోట్ల ఇస్తున్నట్లు పాక్ ప్రభుత్వం ప్రకటించిందని పేర్కొంది. పాక్‌కు నిధులు మంజూరు చేస్తే పరోక్షంగా ఉగ్రవాదాన్ని -మిగతా 2లో




# ఏపీలో ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు

ఉచిత సిలిండర్ డబ్బులు 4 నెలలకు ఒకసారి లబ్ధిదారుల ఖాతాల్లో జమ

బడులు తెరిచేలోపే పిల్లలందరికీ తల్లికి వందనం

అక్టోబరు 2 నాటికి చెత్త రహితంగా పట్టణాలు

చెత్త నుంచి విద్యుత్తు తయారీ ప్లాంట్ల ఏర్పాటు

కర్నూలు 'స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర' కార్యక్రమంలో సీఎం చంద్రబాబు



(షణ్ముఖ వెలుగు, అమరావతి, మే 18)

కర్నూలు నగరంలోని నంద్యాల చెక్‌పోస్టు సమీపంలో ప్రజావేదిక సభలో మాట్లాడుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబు.. వేదికపై డ్వాక్రా మహిళ, పారిశుద్ధ్య కార్మికురాలుజపాన్‌లో రోడ్డుపై ఎక్కడా చెత్త తీసే మనుషులు కనిపించరు. అక్కడ రోడ్డుపై చెత్తవేయడాన్ని అమర్యాదగా భావిస్తారు. రోడ్డుమీద కాగితం కనిపిస్తే పర్సులో పెట్టుకుని ఇంటికెళ్లి చెత్తబుట్టలో వేస్తారు. మనమూ పరిశుభ్రతను అలవాటుగా, ఒక సామాజిక బాధ్యతగా తీసుకోవాలి. స్వచ్ఛాంధ్ర కింద నెలలో మూడో శనివారం ఇళ్లు, కార్యాలయాలు, దుకాణాల పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలి. ప్రభుత్వ కార్యాలయాల్లో ఆ రోజు పనిచేయకపోయినా ఇబ్బంది లేదు. -మిగతా 2లో

## 'ఉచిత బస్సు' భారం ఏటా రూ. 3,182 కోట్లు

40 నుంచి 63 శాతానికి పెరగనున్న మహిళా ప్రయాణికులు

బస్సుల్లో 94 శాతానికి చేరనున్న ఆక్యుపెన్సీ రేషియో

(షణ్ముఖ వెలుగు, అమరావతి, మే 18)

ఈనాడు, అమరావతి: కూటమి ప్రభుత్వం 'సూపర్ సిక్స్' ఎన్నికల హామీల్లో ఒకటైన.. మహిళలకు ఉచిత బస్ ప్రయాణ పథకం అమలు తేదీ ఖరారైంది. ఆగస్టు 15 నుంచి దీన్ని అమలు చేయనున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. ఈ పథకం వల్ల ప్రభుత్వంపై ఏటా రూ.3,182 కోట్ల మేర భారం పడనుందని అంచనా. ప్రస్తుతం బస్సుల్లో ప్రయాణికుల ఆక్యుపెన్సీ రేషియో (ఓఆర్) 69 శాతం ఉండగా, అది 94 శాతానికి చేరుకుంటుందని భావిస్తున్నారు. మహిళా ప్రయాణికుల సంఖ్య కూడా నిత్యం మరో 10.84 లక్షలకు పెరుగుతుందని ప్రాథమికంగా అంచనా వేశారు. రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, హోంమంత్రి అనిత, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణిల బృందం ఫిబ్రవరిలో కర్ణాటకలో పర్యటించింది. అక్కడ అమలవుతున్న ఉచిత బస్ పథకంపై అధ్యయనం చేసి, ప్రభుత్వానికి నివేదిక అందజేసింది. మరోవైపు ఈ పథకం అమలవుతున్న అయిదు రాష్ట్రాల్లోని పరిస్థితులపై ఆర్టీసీ యాజమాన్యం ప్రభుత్వానికి మరో నివేదిక ఇచ్చింది. అందులోని కీలక అంశాలివి. పెరగనున్న మహిళా ప్రయాణికులు -మిగతా 2లో




## గుల్జార్‌హౌస్ ప్రమాద ఘటనపై స్పందించిన ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు

ప్రమాద ఘటన తీవ్రంగా కలిచివేసిందన్న ప్రధాని మోదీ

మృతుల కుటుంబాలకు రూ. 2లక్షల చొప్పున పరిహారం ప్రకటన

అలాగే గాయపడిన వారికి రూ. 50వేల పరిహారం ఇస్తామని వెల్లడి

ఈ దుర్ఘటనపై సీఎం చంద్రబాబు సంతాపం



(షణ్ముఖ వెలుగు, ఢిల్లీ,మే 18)

చార్మినార్ పరిధిలోని గుల్జార్‌హౌస్‌లో సంభవించిన అగ్నిప్రమాదంపై ప్రధాని మోదీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ దుర్ఘటనలో పలువురి కలిచివేసిందని తెలిపారు. -మిగతా 2లో

## ఆపరేషన్ సిందూర్ పై వ్యాఖ్యలు చేసిన ప్రొఫెసర్ అరెస్ట్

'ఆపరేషన్ సిందూర్'పై సోషల్ మీడియాలో పోస్ట్

అశోకా యూనివర్సిటీ ప్రొఫెసర్ అలీ ఖాన్ మహమూదాబాద్ అరెస్ట్

బీజేపీ యువమోర్చ నేత ఫిర్యాదుతో చర్యలు

ఢిల్లీలోని నివాసంలో అదుపులోకి తీసుకున్న పోలీసులు

తన వ్యాఖ్యలను తప్పుగా అర్థం చేసుకున్నారన్న ప్రొఫెసర్

(షణ్ముఖ వెలుగు, ఢిల్లీ,మే 18)

'ఆపరేషన్ సిందూర్' గురించి సోషల్ మీడియాలో చేసిన ఓ పోస్ట్ తీవ్ర దుమారం రేపింది. ఈ వ్యవహారంలో అశోకా యూనివర్సిటీకి చెందిన అసోసియేట్ ప్రొఫెసర్ అలీ ఖాన్ మహమూదాబాద్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. బీజేపీ యువమోర్చ నాయకుడి ఫిర్యాదు మేరకు ఈ అరెస్ట్ జరిగినట్లు తెలుస్తోంది.సోనిపట్‌లోని అశోకా యూనివర్సిటీలో పొలిటికల్ సైన్స్ విభాగాధిపతిగా పనిచేస్తున్న అలీ ఖాన్ మహమూదాబాద్‌ను ఆదివారం ఢిల్లీలోని ఆయన నివాసంలో అదుపులోకి తీసుకున్నట్లు రాయ్ -మిగతా 2లో




## మీరేం చేస్తే మేమూ అదే చేస్తామంటున్న పాక్..

విదేశాలకు ప్రతినిధి బృందాలు

విదేశాలకు శాంతి రాయబారుల బృందాన్ని పంపుతున్న పాక్ ప్రధాని

ప్రతిపక్ష నేత బిలావల్ భుట్టో జర్దారీ నేతృత్వంలో బృందం ఏర్పాటు

మోదీ ఎయిర్ ఫోర్స్ బేస్ ను సందర్శిస్తే సైనిక శిబిరాన్ని విజిట్ చేసిన షరీఫ్

(షణ్ముఖ వెలుగు, ఢిల్లీ,మే 18)

పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత పాకిస్థాన్ ప్రభుత్వం ప్రతీ విషయంలోనూ భారత్ను అనుకరిస్తోంది. మీరేం చేస్తే మేమూ అదే చేస్తామన్నట్లు ప్రవర్తిస్తోంది. ఉగ్రదాడి ఘటన తర్వాత టెర్రరిజంపై భారత పోరాటాన్ని, ఉగ్రవాదంపై పాక్ వైఖరిని అంతర్జాతీయ వేదికలపై ఎండగట్టేందుకు భారత ప్రభుత్వం ఏడుగురు ఎంపీల బృందాలను వివిధ దేశాలకు పంపించనున్నట్లు శనివారం ప్రకటించింది. భారత్ ఇలా ప్రకటన చేసిందో లేదో పాకిస్థాన్ వెంటనే అందుకుంది. శాంతి రాయబారుల పేరుతో తమ ఎంపీల బృందాన్ని విదేశాలకు పంపించనున్నట్లు ప్రకటించింది.ప్రతిపక్ష నేత బిలావల్ భుట్టో జర్దారీ ఈ బృందానికి నాయకత్వం -మిగతా 2లో



## తిరుపతిలో దళిత విద్యార్థి జేమ్స్‌పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాను

క్షీణించిన శాంతిభద్రతలకు ఈ ఘటనే నిదర్శనమన్న జగన్

రాష్ట్రంలో దళితులపై దాడులు పెరిగిపోయాయని ఆందోళన

పోలీసులపై అధికార పార్టీ నేతల తీవ్ర ఒత్తిడి: జగన్ ఆరోపణ

ఫిర్యాదుదారులపైనే ఎదురు కేసులు బనాయిస్తున్నారన్న జగన్

దాడి ఘటన నిందితులపై కఠిన చర్యలు చేపట్టాలని డిమాండ్

(షణ్ముఖ వెలుగు, అమరావతి, మే 18)

తిరుపతిలో ఇంజినీరింగ్ విద్యార్థి జేమ్స్‌పై జరిగిన దాడిని వైసీపీ అధినేత జగన్ తీవ్రంగా ఖండించారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయని, దళితులు, బలహీన వర్గాలపై దాడులు నిత్యకృత్యంగా మారాయని మండిపడ్డారు. ఈ మేరకు సోషల్ మీడియాలో స్పందించారు. "తిరుపతిలో ఇంజినీరింగ్ దళిత విద్యార్థి జేమ్స్‌పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాను. రాష్ట్రంలో దిగజారిపోయిన శాంతి భద్రతలకు, దళితులపై తీవ్రమవుతున్న దాడులకు ఈ ఘటన ఒక ఉదాహరణ. -మిగతా 2లో



## డాక్టర్ గా మారిన మంత్రి నాదెండ్ల!

కొల్లిపరలో మంత్రి నాదెండ్ల మనోహర్ ఉచిత వైద్య శిబిరం ప్రారంభం

గ్రామీణులకు కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు అందించడమే లక్ష్యం

శిబిరంలో 20 మంది నిపుణులైన వైద్యులు, 50 మంది సిబ్బంది సేవలు

మంత్రి స్వయంగా రోగులతో మాట్లాడి, మందులు పంపిణీ

త్వరలో రక్తనిధి కేంద్రం ఏర్పాటుకు మంత్రి హామీ

(షణ్ముఖ వెలుగు, అమరావతి, మే 18)

రాజకీయ వేత్తగా, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రిగా నిత్యం ప్రజాసేవలో తలమునకలై ఉండే నాదెండ్ల మనోహర్, శనివారం కొల్లిపరలో ఓ కొత్త అవతారమెత్తారు. వైద్యుడిలా మారి, సామాన్య ప్రజలతో మమేకమై, వారి ఆరోగ్య సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకుంటూ, వారికి అండగా నిలిచారు. తెనాలి నియోజకవర్గం, కొల్లిపర మండల కేంద్రంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో (సీహెచ్‌సీ) ఆయన చొరవతో ఏర్పాటు చేసిన మెగా ఉచిత వైద్య శిబిరం ఈ అపురూప దృశ్యానికి వేదికైంది. -మిగతా 2లో



## మొదటిపేజీ తరువాయి

# ప్రధాని మోదీతో ఏపీ మంత్రి లోకేశ్ భేటీ

కుటుంబసభ్యులతో కలిసి ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మోదీ.. లోకేశ్, ఆయన కుటుంబసభ్యులతో కలిసి భోజనం చేశారు.

మంత్రి లోకేశ్ కుమారుడు దేవాంశ్‌ను ముద్దు చేస్తున్న ప్రధాని మోదీ

**ఈ సమావేశం.. చిరస్మరణీయం**

'ప్రధానితో ఈ సమావేశం లోకేశ్ కుటుంబానికి ఎంతో చిరస్మరణీయంగా నిలిచిపోతుంది. 2024 ఎన్నికలకు ముందు రాష్ట్రవ్యాప్తంగా 3,132 కిలోమీటర్ల మేర లోకేశ్ పాదయాత్ర చరిత్రాత్మకంగా సాగిన విధానాన్ని వివరిస్తూ ప్రచురించిన యువగళం కాఫీ టేబుల్ బుక్‌ను.. ప్రధానమంత్రి ఈ సందర్భంగా ఆవిష్కరించారు. అనంతరం ప్రధాని మోదీ ఒక పుస్తకంపై సంతకం చేసి లోకేశ్‌కు బహూకరించారు. ఇది అరుదైన, మధురమైన జ్ఞాపకం. ఈ సమావేశం సందర్భంగా బ్రాహ్మణి, దేవాంశ్‌లను ప్రధాని ఆశీర్వదించారు. రాష్ట్ర పురోగతికి నిరంతరం చేయూతనందిస్తున్నందుకు మోదీకి లోకేశ్ ధన్యవాదాలు తెలిపారు. జాతీయ భద్రత, దేశపురోగతి కోసం ప్రధాని అందిస్తున్న బలమైన, నిర్ణయాత్మక నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. వికసిత్ భారత్-2047 లక్ష్యానికి ఆంధ్రప్రదేశ్ తనవంతు చేయూతనందించడానికి అవసరమైన మార్గదర్శనం చేయాలని ప్రధానిని కోరారు' అని లోకేశ్ కార్యాలయం సమావేశానంతరం ఓ ప్రకటనలో తెలిపింది.

# నిధుల మంజూరు.. పాక్‌కు ఐఎంఎఫ్ నిబంధనలు

ప్రోత్సహించినట్లే అవుతుందని.. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని ఐఎంఎఫ్ పాక్‌కు నిధులు సమకూర్చడంపై పునరాలోచించాలని మోదీ ప్రభుత్వం కోరినప్పటికీ.. అంతర్జాతీయ ద్రవ్య నిధి నుంచి పాక్‌కు 1 బిలియన్ డాలర్ల నిధులు (దాదాపు రూ.8,540 కోట్లు) మంజూరయ్యాయి. ఎక్స్‌టెండెడ్ ఫండ్ ఫెసిలిటీ కింద ఈ మొత్తాన్ని ఇవ్వడానికి ఐఎంఎఫ్ ఆమోదం తెలిపింది.

# ఏపీలో ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు

**సీఎం చంద్రబాబు** మన ప్రభుత్వంలా కేవలం పింఛన్ల కోసమే ఏటా రూ.33 వేల కోట్లు ఖర్చు చేసే ప్రభుత్వం ప్రపంచంలోనే ఎక్కడా లేదని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఆగస్టు 15 నుంచి ఉచిత ప్రయాణం కల్పిస్తామని ప్రకటించారు. దీపం-2 కింద ఉచిత సిలిండర్ల పథకంలో నాలుగు నెలలకోసారి నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో డబ్బులు వేస్తామని చెప్పారు. కర్నూలులో శనివారం నిర్వహించిన 'స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర' కార్యక్రమంలో సీఎం మాట్లాడారు. 'దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నాం. బడులు ప్రారంభమయ్యేలోపు ఎంత మంది పిల్లలుంటే అంతమందికీ తల్లికి వందనం కింద డబ్బులు జమ చేస్తాం. రాయలసీమను రతనాలసీమగా మార్చే బాధ్యత మాదే. ప్రస్తుతం 18 లక్షల హెక్టార్లలో ఉన్న ఉద్యాన పంటలను 2029 నాటికి 36 లక్షల హెక్టార్లకు పెంచుతాం. 16 లక్షల ఎకరాల్లో బిందుసేద్యం ఉంది. 10 ఎకరాల్లోపు రైతులకు కూడా దీనిపై 90 శాతం రాయితీ ఇస్తున్నాం. పేదలకు ఉచిత కరెంటుతో పాటు ఎస్సీ, ఎస్టీ, బీసీలకు రాయితీతో ఇంటిపై సౌరవిద్యుత్ ప్లాంట్ ఏర్పాటుకు అవకాశమిస్తాం' అని చంద్రబాబు తెలిపారు.

ప్రజావేదిక సభలో మాట్లాడుతున్న సీఎం చంద్రబాబు.. వేదికపై నంద్యాల కలెక్టర్ రాజకుమారి, ఎంపీ శబరి, కర్నూలు కలెక్టర్ రంజిత్ బాషా, డ్వాక్రా మహిళలు, పారిశుద్ధ్య కార్మికురాలు, ఓర్వకల్లు డ్వాక్రా సంఘం గౌరవ సలహాదారు విజయభారతి, మంత్రి ఫరూక్, ఎమ్మెల్యే గౌరు చరిత, మంత్రులు నారాయణ, బీసీ జనార్దన్‌రెడ్డి, భరత్ ఇంటింటా అవగాహన కల్పించాలి.

'ఈ ఏడాది లక్ష మంది డ్వాక్రా మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దే బాధ్యత తీసుకుంటాను. డ్వాక్రా, మెప్మా సంఘాల్లోని వారికి చెత్త నుంచి సంపద సృష్టిపై అవగాహన కల్పించాలి. పొడిచెత్త, తడిచెత్తను వేరు చేయాలని చెప్పాలి. తడిచెత్తతో కంపోస్టు ఎరువు తయారుచేసి రైతులకు అందిస్తే సంఘాలకు మంచి ఆదాయం వస్తుంది. ఓర్వకల్లులో డ్వాక్రా సంఘాల మహిళలు పారిశ్రామికవేత్తలుగా మారిపోయారు' అని సీఎం పేర్కొన్నారు. 'పచ్చదనం-పరిశుభ్రత కార్యక్రమం గతంలో తెదేపానే పెట్టింది. ఇప్పుడది ఓ సర్క్యులర్ ఎకానమీలా మారిపోయింది. గత ప్రభుత్వం పట్టణాల్లో 85 లక్షల టన్నుల చెత్త వదిలిపెట్టింది. ఇప్పటికే 55 లక్షల టన్నుల చెత్తను నిర్మూలించాం. అక్టోబరు నాటికి మిగిలినది కూడా లేకుండా చేస్తాం. రాజమహేంద్రవరం, విజయవాడ, నెల్లూరు, కడప ప్రాంతాల్లో చెత్త నుంచి విద్యుత్తు తీసే ప్లాంట్లు ఏర్పాటు చేస్తాం. పల్లె పుష్కరిణి కార్యక్రమంతో చెరువులను పరిశుభ్రం చేస్తాం. చెరువుకట్టలను తీర్చిదిద్ది నడిచేందుకు ఏర్పాట్లు చేస్తాం. 15,995 గ్రామాలను ఓడీఎఫ్ (బహిరంగ మలవిసర్జన రహిత) ప్లస్‌గా మార్చాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఇప్పటికి 6,258 గ్రామాలను చేశాం. 2026 మార్చికల్లా నూరు శాతం లక్ష్యాన్ని చేరుకుంటాం. రాష్ట్రంలో 120 రైతు బజార్లున్నాయి. త్వరలోనే నియోజకవర్గానికి ఒకటి చొప్పున 175 తీసుకొచ్చి, ఆదర్శంగా తీర్చిదిద్దుతాం' అని చంద్రబాబు చెప్పారు.

**వ్యర్థాల నిర్వహణపై బుద్ధుడి కథ**

ప్రపంచంలో వ్యర్థమైంది ఏదీ లేదంటూ చంద్రబాబు బుద్ధుడు, ఆయన శిష్యుడి కథ చెప్పారు. 'బుద్ధుణ్ని ఆయన శిష్యుడు ఒకరు ప్రభూ.. నా దుస్తులు పూర్తిగా చినిగిపోయాయి, కొత్తవి ఇవ్వండని అడిగాడు. బుద్ధుడు అతనికి కొత్త వస్త్రాలు ఇవ్వాలని ఆదేశిస్తాడు. కొన్ని రోజుల తర్వాత శిష్యుణ్ని పిలిచి కొత్తవి కదా పాతవి ఏం చేశావు? అని అడుగుతాడు. గురువుగారూ నా పడక బొంత పూర్తిగా చెడిపోయింది.. నా పాత దుస్తులతో దాన్ని కుట్టుకున్నానని శిష్యుడు జవాబిస్తాడు. నీ పాత పరుపులో ఉన్న దుస్తులు ఏమయ్యాయని అడిగితే వాటిని కిటికీకి తెరగా కట్టానంటాడు. పాత తెరను ఏం చేశావంటే.. వంట గదిలో మసిగుడ్డగా వాడుతున్నానని బదులిస్తాడు. అంతవరకు వంట గదిలో ఉన్న గుడ్డను ఏం చేశావని ప్రశ్నిస్తే.. దాన్ని గది తుడవడానికి వాడుతున్నానని చెబుతాడు. అప్పటి వరకు గది తుడిచిన వస్త్రాన్ని ఏం చేశావంటే.. అది పూర్తిగా చెడిపోయి దారాలు వచ్చేస్తున్నాయి. వాటితో కొవ్వొత్తులకు ఉపయోగించే వత్తులను తయారుచేశానని వివరిస్తాడు. ప్రపంచంలో ఉపయోగం లేని వస్తువు ఏదీ లేదన్నది ఈ కథ సారాంశం. వ్యర్థాల నిర్వహణలోనూ ఇదే వర్తిస్తుంది' అని చంద్రబాబు వివరించారు.

ప్రజావేదిక సభకు హాజరైన జనం

**ఇంట్లోని తడిచెత్తతో మిద్దెతోటలకు ఎరువు**

ఇంట్లోని తడిచెత్త నుంచి కంపోస్టు ఎరువు తయారు చేసి మిద్దెతోటలు పెంచుకోవాలని చంద్రబాబు సూచించారు. మిద్దె తోటలపై వేల మందికి అవగాహన కల్పిస్తున్న కర్నూలుకు చెందిన సిటీ ఆఫ్ టెర్రస్ గార్డెన్ సంస్థ నిర్వాహకురాలు సుధారాణిని ప్రశంసించారు. నగరాల్లో వేడి తగ్గించే కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని ఆర్ఘా గ్లోబల్ సంస్థ సీఈవో కరణ్‌షా చెప్పారు. మిమ్మల్ని నాలెడ్జ్ పార్ట్‌నర్‌గా తీసుకుంటామని, ప్రభుత్వం తరఫున సహకారం అందిస్తామని చంద్రబాబు వారికి చెప్పారు. ఐసీఎం డైరెక్టర్ సౌమ్య చతుర్వేది మాట్లాడుతూ వాతావరణ మార్పులతో నగరాల్లో ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయని అన్నారు. దీనిపై తమ సంస్థ దేశవ్యాప్తంగా వంద నగరపాలక సంస్థల్లో సర్వే నిర్వహించిందని చెప్పారు. బ్రెజిల్‌లో నవంబరులో జరిగే సమావేశానికి హాజరై సలహాలు, సూచనలు ఇవ్వాలని చంద్రబాబును కోరారు.

**రాయలసీమకు గేమ్‌ఛేంజర్‌గా బనకచర్ల**

'ఓర్వకల్లులో రూ.2 వేల కోట్లతో ఇండస్ట్రియల్ టౌన్‌షిప్ తెచ్చాం. నాలుగు జిల్లాలకు నాలుగు విమానాశ్రయాలు (తిరుపతి, కడప, పుట్టపర్తి, ఓర్వకల్లు) ఉన్నాయి. 4, 8 వరుసల రోడ్లు నిర్మిస్తున్నాం. రాబోయే రోజుల్లో గ్రీన్ ఎనర్జీకి హబ్‌గా మారుస్తాం. పవన, సౌర, పంప్డ్ స్టోరేజ్ విద్యుత్ ఎనర్జీ ఇక్కడి నుంచే దేశానికి పంపిణీ చేయబోతున్నాం. ఓర్వకల్లు, కొప్పర్తిల్లో రూ.5 వేల కోట్లతో పరిశ్రమలు తీసుకొస్తున్నాం. రాబోయే రోజుల్లో పోలవరం-బనకచర్ల పూర్తి చేస్తే రాయలసీమకు గేమ్‌ఛేంజర్‌గా మారుతుంది. లేపాక్షి నుంచి ఓర్వకల్లు వరకు హబ్‌గా తయారుచేసి ఎలక్ట్రానిక్స్, ఆటోమొబైల్స్, డిఫెన్స్, ఏరోస్పేస్ లాంటి పరిశ్రమలు తీసుకొచ్చి అభివృద్ధి చేస్తాం. రూ.4,95,796 కోట్ల పెట్టుబడులకు ఆమోదం తెలిపాం. దీనివల్ల 4.51 లక్షల మందికి ఉద్యోగాలొస్తాయి. పరిశ్రమలకు కావాల్సిన నీళ్లతో పాటు ఓర్వకల్లుకు రైల్వేట్రాక్ తీసుకొస్తాం' అని చంద్రబాబు స్పష్టం చేశారు. 'ప్రతిరోజూ గంటసేపు యోగా చేస్తే రోగాలు రాకుండా చూసుకోవచ్చు. ఒత్తిడిని పూర్తిగా తగ్గించుకోవాలి. జూన్ 21న విశాఖపట్నంలో నిర్వహించే యోగా దినోత్సవానికి ప్రధాని మోదీ హాజరవుతారు. త్వరలోనే ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో యోగాపై శిక్షణ ఇస్తాం' అని సీఎం తెలిపారు.ప్రజావేదిక కార్యక్రమంలో మంత్రులు నారాయణ, టీజీ భరత్, ఎన్ఎండీ ఫరూఖ్, బీసీ జనార్దన్‌రెడ్డి, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ పట్టాభి, ఎమ్మెల్యేలు గౌరు చరితారెడ్డి, కేఈ శ్యామ్‌కుమార్, డా.పార్థసారథి, జయసూర్య తదితరులు పాల్గొన్నారు.

కర్నూలు సీక్యాంపు రైతు బజారులో మరుగుదొడ్ల ప్రాంతాన్ని పరిశీలిస్తున్న సీఎం చంద్రబాబు

**'ఉచిత బస్సుతో కుటుంబ ఆర్థికభారం తగ్గుతుంది'**

ఈనాడు, అమరావతి: మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ పథకం అమలు ద్వారా కుటుంబాలకు ఆర్థికభారం తగ్గుతుందని రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ పథకం అమలు తేదీ ప్రకటించిన సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు. చంద్రబాబు ప్రజా సంకల్పమే ఈ నిర్ణయానికి ప్రధాన కారణమని చెప్పారు. మహిళా సాధికారతకు సీఎం బలమైన అడుగు వేశారని వివరించారు.

# గుల్జార్‌హౌస్ ప్రమాద ఘటనపై స్పందించిన ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు

మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేసిన ప్రధాని... క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. మృతుల కుటుంబాలకు రూ. 2లక్షల చొప్పున పరిహారం ప్రకటించారు. అలాగే గాయపడిన వారికి రూ. 50వేల పరిహారం ఇస్తామని తెలిపారు. కాగా, గుల్జార్‌హౌస్‌లో చోటుచేసుకున్న అగ్నిప్రమాదంలో ఇప్పటివరకు 17 మంది మృతిచెందారు. మృతుల్లో ఎనిమిది మంది చిన్నారులు ఉన్నారు. ఇవాళ ఉదయం భవనం మొదటి అంతస్తులో ఒక్కసారిగా భారీగా అగ్నికీలలు ఎగసిపడ్డాయి. దీంతో భారీగా ప్రాణనష్టం సంభవించింది. మంటల్లో చిక్కుకున్న కొందరిని అగ్నిమాపక సిబ్బంది కాపాడి యశోద (మలక్‌పేట), ఉస్మానియా, డీఆర్‌డీఓ అపోలో ఆసుపత్రులకు తరలించారు.

**సీఎం చంద్రబాబు సంతాపం**

గుల్జార్‌హౌస్ అగ్నిప్రమాద ఘటనపై ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటనపై సంతాపం తెలిపిన ముఖ్యమంత్రి... మృతుల కుటుంబాలకు సానుభూతి తెలియజేశారు. క్షతగ్రాతులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

# తిరుపతిలో దళిత విద్యార్థి జేమ్స్‌పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాను

దళితులు, తమ గొంతు గట్టిగా వినిపించలేని వర్గాల వారికి ఈ రాష్ట్రంలో రక్షణ లేకుండా పోయింది. చంద్రబాబు, అధికారపార్టీ నాయకుల డైరెక్షన్‌లో కక్ష సాధింపు చర్యల్లో మునిగితేలుతున్న పోలీసు యంత్రాంగం పౌరులకు రక్షణ కల్పించాల్సిన బాధ్యతను పూర్తిగా విస్మరించడంవల్లే ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయి. ప్రతిరోజూ ఎక్కడో ఒకచోట దళితులపైన దాడులు జరుగుతూనే ఉన్నాయి. పోలీస్‌స్టేషన్లకు వెళితే న్యాయం జరుగుతుందన్న నమ్మకం పోవడమేకాదు, ఫిర్యాదుదారులమీదే ఎదురు కేసులు పెట్టడం పరిపాటిగా మారింది. జేమ్స్‌పై దాడి ఘటనలో పోలీసు యంత్రాంగం వైఫల్యమే కాదు, రాజకీయ జోక్యంతో కనీసం ఫిర్యాదునుకూడా స్వీకరించలేని పరిస్థితి. తిరుపతి ఘటనకు కారకులైన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాను" అంటూ జగన్ ట్వీట్ చేశారు.

# ఆపరేషన్ సిందూర్ పై వ్యాఖ్యలు చేసిన ప్రొఫెసర్ అరెస్ట్

పోలీస్ స్టేషన్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ఏసీపీ) అజీత్ సింగ్ వెల్లడించారు. ఆపరేషన్ సిందూర్‌పై చేసిన వ్యాఖ్యలకు సంబంధించి ఆయన అరెస్ట్ జరిగిందని ఏసీపీ ధృవీకరించినట్లు ప్రముఖ వార్తా సంస్థ పీటీఐ తెలిపింది. ప్రస్తుతం మహమూదాబాద్‌ను హర్యానాలోని రాయ్ పోలీస్ స్టేషన్‌లో ఉంచినట్లు అశోకా యూనివర్సిటీ విద్యార్థి వార్తాపత్రిక 'ది ఎడిక్ట్' పేర్కొంది.

ఈ వ్యవహారంలో అంతకుముందే హర్యానా రాష్ట్ర మహిళా కమిషన్ మహమూదాబాద్‌కు నోటీసులు జారీ చేసింది. మే 7వ తేదీన లేదా ఆ సమయంలో ఆయన చేసిన బహిరంగ వ్యాఖ్యలను సుమోటోగా పరిగణనలోకి తీసుకున్నట్లు మే 12వ తేదీన జారీ చేసిన నోటీసులో కమిషన్ పేర్కొంది.

**ప్రొఫెసర్ పోస్టులో ఏముంది?**

మే 8వ తేదీన అలీ ఖాన్ మహమూదాబాద్ సోషల్ మీడియాలో ఒక పోస్ట్ చేశారు. పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్రవాద శిబిరాలపై భారత సైన్యం జరిపిన దాడుల గురించి మీడియాకు వివరించిన ఆర్మీ అధికారి కల్నల్ సోఫియా ఖురేషిని కొందరు మితవాద వ్యాఖ్యాతలు ప్రశంసించడంలో ఉన్న వైరుధ్యాన్ని ఆయన ప్రస్తావించారు. పత్రికా సమావేశాల్లో కల్నల్ సోఫియా ఖురేషి, వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్ కనిపించడం ముఖ్యమైన విషయమేనని, అయితే "ఈ ప్రదర్శన క్షేత్రస్థాయి వాస్తవంలోకి మారాలి, లేకపోతే అది కపటత్వం అవుతుంది" అని మహమూదాబాద్ వ్యాఖ్యానించారు. "నాకు ఆ ప్రెస్ కాన్ఫరెన్స్ ఒక క్షణికమైన దృశ్యంలా అనిపించింది" అని ఆయన తన ఫేస్‌బుక్ పోస్టులో పేర్కొన్నారు.

**ప్రొఫెసర్ వాదన**

అయితే, మహిళా కమిషన్ తన వ్యాఖ్యలను పూర్తిగా తప్పుగా అర్థం చేసుకుందని మహమూదాబాద్ ఆరోపించారు. తన పోస్టులు మహిళల హక్కులకు లేదా చట్టాలకు ఎలా వ్యతిరేకమో కమిషన్ నోటీసులో చూపలేదని ఆయన అన్నారు. "నా వ్యాఖ్యలన్నీ పౌరులు, సైనికుల ప్రాణాలను కాపాడటం గురించే. అంతేకాకుండా, నా వ్యాఖ్యల్లో మహిళా వ్యతిరేకతను ఆపాదించదగిన అంశాలేవీ లేవు" అని మహమూదాబాద్ స్పష్టం చేశారు.

# మీరేం చేస్తే మేమూ అదే చేస్తామంటున్న పాక్..

వహిస్తారని పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ ప్రకటించారు. దీనిపై బిలావల్ భుట్టో ట్విట్టర్ ద్వారా స్పందిస్తూ.. అంతర్జాతీయ వేదికలపై పాకిస్థాన్ గొంతుక వినిపించే అవకాశం ప్రధాని షెహబాజ్ షరీఫ్ తనకు అప్పగించారని చెప్పారు. ఈ విషయంపై ప్రధాని తనతో సంప్రదింపులు జరిపారని వివరించారు. ఈ బాధ్యతను స్వీకరించడం తనకు గర్వకారణమని అన్నారు. దేశసేవ కోసం తాను ఎల్లప్పుడూ సంసిద్ధంగా ఉంటానని ఆయన పేర్కొన్నారు. ఇదిలా ఉండగా ఆపరేషన్ సిందూర్ తర్వాత ఇటీవల భారత ప్రధాని నరేంద్ర మోదీ పంజాబ్ లోని ఆదంపూర్ వైమానిక స్థావరాన్ని సందర్శించగా.. పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ సియాల్‌కోట్‌లోని తమ సైనిక స్థావరాన్ని సందర్శించిన విషయం తెలిసిందే.

# భారత సైన్యానికి కీలక అధికారాలు అప్పగించిన కేంద్ర ప్రభుత్వం

ఖరారు చేయాల్సి ఉంటుంది, ఏడాదిలోగా ఆయుధాల డెలివరీ పూర్తి కావాలి. ఈ అధికారాలను త్రివిధ దళాల వైస్ చీఫ్‌లు వినియోగిస్తారు" అని ఓ అధికారి తెలిపారు.

ఈ అత్యవసర అధికారాలతో క్షిపణులు, సుదూర లక్ష్యాలను ఛేదించే ఆయుధాలు, నిఘా మరియు కచ్చితత్వంతో దాడులు చేయగల మందుగుండు సామగ్రి, కమికాజే డ్రోన్లు, డ్రోన్ వ్యతిరేక వ్యవస్థలు వంటి అధునాతన ఆయుధాలను, ఇతర మందుగుండు సామాగ్రిని సాయుధ దళాలు వేగంగా సమకూర్చుకోనున్నాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి కేటాయించిన మొత్తం రక్షణ బడ్జెట్‌లో మూలధన, రెవెన్యూ సేకరణలపై ఒక్కొక్కదానిపై 15% పరిమితి ఉంటుందని తెలుస్తోంది. ఇటీవల పాక్ తో ఘర్షణల సమయంలో భారత వైమానిక దళ విమానాలు కచ్చితమైన దాడుల కోసం రష్యాతో కలిసి భారత్‌లో ఉత్పత్తి చేస్తున్న బ్రహ్మోస్ సూపర్ సోనిక్ క్రూయిజ్ క్షిపణులు, ఇజ్రాయెల్ తయారీ ఎయిర్-టు-గ్రౌండ్ క్రిస్టల్ మేజ్-2, రాంపేజ్ క్షిపణులు, స్పైస్-2000 ప్రెసిషన్ గైడెడ్ బాంబులు, ఫ్రెంచ్ తయారీ స్కాల్ప్ క్రూయిజ్ క్షిపణులు, హామర్ ఎయిర్-టు-గ్రౌండ్ ప్రెసిషన్ గైడెడ్ మందుగుండు సామగ్రిని ఉపయోగించాయి. అలాగే, ఇజ్రాయెల్ తయారీ హారోప్, హార్పీ కమికాజే డ్రోన్లను కూడా ఐఏఎఫ్ ప్రయోగించింది.

ఇదే రీతిలో, ఆర్మీ విభాగాలు స్కైస్ట్రైకర్ వంటి లాంచింగ్ మందుగుండు సామగ్రితో పాటు, ఎక్సాలిబర్ వంటి 'స్మార్ట్' ఎక్స్‌టెండెడ్ రేంజ్ ఆర్టిలరీ షెల్స్‌ను నిర్దిష్ట లక్ష్యాలపై ప్రయోగించాయి. బహుళస్థాయి గగనతల రక్షణ వ్యవస్థలో భాగంగా, ఇజ్రాయెల్‌తో కలిసి అభివృద్ధి చేసిన బరాక్-8 మధ్యశ్రేణి ఉపరితలం నుంచి గగనతలానికి ప్రయోగించే క్షిపణులు, స్వదేశీ ఆకాశ్ క్షిపణులతో సహా అనేక రకాల ఆయుధాలను సాయుధ దళాలు వినియోగించాయని సమాచారం.

# 'ఉచిత బస్సు' భారం ఏటా రూ. 3,182 కోట్లు

ఆర్టీసీలో 11,216 బస్సులుంటే, వాటిలో 8,193 పల్లెవెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్, సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్‌ల్లో ఈ పథకం అమలు చేసే అవకాశం ఉంది.
ప్రస్తుతం 69 శాతం ఓఆర్‌తో.. టికెట్ల ద్వారా రాబడి ఏడాదికి రూ.3,708 కోట్లుగా ఉంది.
అందులో 40 శాతం మహిళా ప్రయాణికుల ద్వారా వస్తున్న రాబడి రూ.1,483 కోట్లుగా లెక్క వేశారు.
మహిళలకు ఉచిత ప్రయాణం అమలుచేస్తే ఓఆర్ 94 శాతానికి చేరుతుంది.
టికెట్ల ద్వారా వచ్చే రాబడి రూ.5,051 కోట్లకు చేరుతుంది.
మహిళా ప్రయాణికుల సంఖ్య 63 శాతానికి పెరుగుతుంది. వారి టికెట్లకు చెందిన సొమ్ము ఏటా రూ.3,182 కోట్లు ఉంటుంది. ఇదంతా ప్రభుత్వం భరించాలి.

**అదనంగా 10.85 లక్షల మంది**

ఆర్టీసీ బస్సుల్లో ప్రస్తుతం నిత్యం ప్రయాణించే వారి సంఖ్య సగటున 43.59 లక్షలు.
అందులో పల్లెవెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్, సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్‌ల్లో ప్రతిరోజూ ప్రయాణించే వారు 23.67 లక్షలు. వీరిలో మహిళా ప్రయాణికుల సంఖ్య 9.46 లక్షలు.
దూరప్రాంత సర్వీసుల్లో ప్రయాణికులు 3.33 లక్షలు.
విద్యార్థి పాస్‌లు, వివిధ రాయితీల పాస్‌లు కలిగినవారు 16.59 లక్షలు.
వీరిలో మహిళలు 6.64 లక్షలు.
అంటే ఉచిత ప్రయాణం అమలు చేయనున్న బస్సుల్లోని మహిళా ప్రయాణికులు 9.46 లక్షలు, మహిళా పాస్ హోల్డర్లు 6.64 లక్షలు కలిపి నిత్యం 16.10 లక్షల మంది ఉన్నారు.
ఉచిత ప్రయాణ పథకం అమలు చేస్తే.. వీరి సంఖ్య నిత్యం 26.95 లక్షలకు చేరుతుంది.
అంటే రోజుకు 10.85 లక్షల మంది మహిళలు అదనంగా ప్రయాణిస్తారని అంచనా.
జీరో టికెటింగ్ ఉచిత ప్రయాణ సమయంలో మహిళలకు జీరో టికెట్ జారీ చేస్తారు. మహిళలకు ఇచ్చే టికెట్‌లో సున్నా ఉంటుంది. కానీ, ఈ-పోస్ యంత్రంలో మాత్రం టికెట్ ధర నమోదవుతుంది. ఇలా మహిళా ప్రయాణికులకు జారీ చేసిన టికెట్ల విలువను ఆర్టీసీ లెక్కించి, ప్రతినెలా ప్రభుత్వానికి అందజేస్తుంది. ఆ మొత్తాన్ని ప్రభుత్వం రీయింబర్స్ చేయాల్సి ఉంటుంది. తెలంగాణ, కర్ణాటకల మాదిరిగానే రాష్ట్రమంతా వర్తించేలా మహిళలకు ఉచిత ప్రయాణం అమలుచేసే అవకాశం ఉందని తెలుస్తోంది. కొద్ది రోజుల కిందట అసెంబ్లీ సమావేశాల సమయంలో.. మండలిలో ఓ సభ్యుడు అడిగిన ప్రశ్నకు మంత్రి సంధ్యారాణి స్పందిస్తూ జిల్లా పరిధి వరకే మహిళలకు ఉచిత ప్రయాణం అమలు చేస్తామని పేర్కొన్నారు. దీనిపై స్పష్టత రావాల్సి ఉంది.

# డాక్టర్ గా మారిన మంత్రి నాదెండ్ల!

**పేదలకు నాణ్యమైన వైద్యం అందించడమే లక్ష్యం**

ఈ శిబిరాన్ని లాంఛనంగా ప్రారంభించిన అనంతరం మంత్రి మనోహర్ మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వానికి ప్రజల ఆరోగ్య పరిరక్షణే ప్రధాన ధ్యేయమని స్పష్టం చేశారు. "గ్రామీణ ప్రాంతాల్లోని నిరుపేదలకు కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని ఉచితంగా అందించాలనే సదుద్దేశంతో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశాం. ఆర్థిక ఇబ్బందుల వల్ల గానీ, దూర ప్రాంతాలకు వెళ్లలేని కారణంగా గానీ వైద్య సేవలు పొందలేకపోతున్న ప్రజలు ఇలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి" అని ఆయన పిలుపునిచ్చారు.

ఈ భారీ వైద్య శిబిరంలో సుమారు 20 మంది వివిధ విభాగాల నిపుణులైన వైద్యులు, 50 మంది సహాయ సిబ్బంది పాల్గొని సేవలందించారు. స్త్రీల ఆరోగ్యం, చిన్నపిల్లల వైద్యం, చెవి-ముక్కు-గొంతు, కంటి, దంత, గుండె సంబంధిత వ్యాధులకు నిపుణులతో పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులను ఉచితంగా అందజేశారు. ఎక్స్‌రే, స్కానింగ్ వంటి రోగ నిర్ధారణ పరీక్షలు, అవసరమైన వారికి చిన్నపాటి శస్త్రచికిత్సలు కూడా ఇక్కడే నిర్వహించారు.

**వైద్యుడిలా మారి.. రోగులతో మమేకం**

కేవలం ప్రారంభోత్సవానికే పరిమితం కాకుండా, మంత్రి మనోహర్ శిబిరం మొత్తం






కలియదిరుగుతూ రోగులతో మమేకమయ్యారు. ఓపీ వద్ద బారులు తీరిన రోగుల వద్దకు స్వయంగా వెళ్లి, వారి ఆరోగ్య సమస్యలను ఓపికగా అడిగి తెలుసుకున్నారు. వారిని ఆయా విభాగాల వైద్యుల వద్దకు తోడ్కొనివెళ్లి, సరైన వైద్యం అందేలా పర్యవేక్షించారు. పరీక్షలు పూర్తయిన వారికి అవసరమైన మందులను కూడా తన చేతుల మీదుగా అందించడం విశేషం. ఆయన ఆప్యాయత, చొరవ అక్కడున్న వారిని ఎంతగానో ఆకట్టుకున్నాయి. అధికారిక హోదాను పక్కనపెట్టి, ఒక సాధారణ వ్యక్తిలా, ఒక వైద్యుడిలా ఆయన అందించిన సేవలు ప్రజల మన్ననలు పొందాయి. "ప్రజల మంత్రిగా, ఇప్పుడు 'ప్రజల డాక్టర్‌గా' కూడా ఆయన మా మనసు గెలుచుకున్నారంటూ" స్థానికులు, రోగులు హర్షం వ్యక్తం చేశారు.

**రక్తనిధి కేంద్రం ఏర్పాటుకు హామీ**

భవిష్యత్తులో ఈ ప్రాంత ప్రజల సౌకర్యార్థం కొల్లిపర సీహెచ్‌సీలో ఒక రక్తనిధి కేంద్రాన్ని కూడా ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని ఈ సందర్భంగా మంత్రి హామీ ఇచ్చారు. ప్రజల ఆరోగ్యమే ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని, ఇలాంటి శిబిరాల ద్వారా మారుమూల ప్రాంత ప్రజలకు కూడా నాణ్యమైన వైద్య సేవలు చేరువవుతాయని మంత్రి మనోహర్ పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.



## త్వరలో తిరుపతిలో ఇంట్రా మోడల్ బస్ టెర్మినల్

**షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మే18 :**

తిరుమలకు వచ్చే భక్తులకు అనేక వసతులు ఒకే చోట లభించేలా తిరుపతిలో ప్రస్తుతం ఉన్న బస్టాండ్ స్థానంలో ఇంట్రా మోడల్ బస్ టెర్మినల్ నిర్మించనున్నారు. గ్రౌండ్ ఫ్లోర్లో బస్టాండ్, దానిపై 10 అంతస్తుల్లో హొటళ్ళు, రెస్టారెంట్లు, డార్మిటరీలు, తదితరాలకు కేటాయించేలా నిర్మాణం చేపట్టనున్నారు. ఈ ప్రాజెక్టుకు రూ.500 కోట్లు వ్యయమవుతుందని అధికారులు అంచనా వేశారు.

షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
ప్రకాశం

# పశు వైద్యానికి సుస్తీ

## నిలిచిపోయిన ఎనిమిది సంచార వాహనాలు

### ఇబ్బందులు పడుతున్న పశు పోషకులు



**(షణ్ముఖ వెలుగు బ్యూరో, ప్రకాశం, మే 18)**

గత వైసీపీ ప్రభుత్వం 2022 మే 19వ తేదిన సంచార పశు వైద్య వాహనాలకు శ్రీకారం చుట్టింది. ఆ వాహనాల ద్వారా పశువులకు ఇంటి వద్ద మెరుగైన వైద్య సేవలు అందించేందుకు సంచార పశు వైద్య సేవలు ప్రవేశపెట్టారు. వాహనంలో డాక్టర్, హెల్త్ అసిస్టెంట్, డ్రైవర్ ఉంటారు. పశువులకు సంబంధించిన అన్ని మందులు ఉంటాయి. ఒక్కో నియోజకవర్గానికి రెండు సంచార వైద్య సేవల వాహనాలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ సేవల కోసం 1962 టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేశారు. అనతికాలంలోనే రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి రైతు ముంగిట ఈ సేవలు గుర్తింపు పొందాయి. ఫోన్ చేస్తే 20 నిమిషాల్లోపు వాహనం రావడంతో మెరుగైన వైద్య సేవలు సాధ్యమయ్యేవి. అయితే ప్రస్తుతం సంచార వైద్యానికి గ్రహణం పట్టుకుంది. ప్రస్తుత కూటమి ప్రభుత్వం సంచార పశు వైద్య వాహనాల గురించి పట్టించుకోకపోవడంతో గత నెల నుంచి జిల్లాలో ఉన్న 17 సంచార పశు వైద్యశాలలకు గాను సంబంధించి ఎనిమిది వాహనాలకు కాంట్రాక్టు గడువు ముగియడంతో జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారులు వీటిని నిలిపివేశారు. ప్రస్తుతం తొమ్మిది వాహనాలు మాత్రమే సేవలందిస్తున్నాయి. దీంతో సకాలంలో పశువులకు వైద్యం అందక పశు పోషకులు ఆందోళన చెందుతున్నారు.

**కాంట్రాక్టు గడువు ముగిసినా...**

ఉన్నతాశయంతో గత వైసీపీ ప్రభుత్వం పశు సంచార వాహనాలకు శ్రీకారం చుడితే గడువు ముగియడంతో పక్కన పెట్టేశారు. అయితే కూటమి ప్రభుత్వం కాంట్రాక్టు ముగిసినా పట్టించుకోకుండా ముందుకు వెళుతుండడంపై సర్వత్రా విస్మయం వ్యక్తమవుతోంది. గ్రామీణ ప్రాంత పశువులకు, ఇతర జంతువులకు ఉపయోగపడే ఈ పథకంపై ప్రస్తుత ప్రభుత్వం నిర్లక్ష్యం చూపడంపై పాడి రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనా ప్రస్తుత కూటమి ప్రభుత్వం సంచార పశు వైద్య వాహనాల కాంట్రాక్టు పొడిగించడంపై ఎందుకు నిర్లక్ష్యం వహిస్తుందో అంతుచిక్కడం లేదని పలువురు పశువుల యజమానులు ప్రశ్నిస్తున్నారు.

**అమలు అంతంతమాత్రమే...**

అత్యవసర పశు వైద్యసేవలకు ఉపయోగపడే మొబైల్ వాహన అంబులెన్సులో వైద్యుడు, పారావెట్, అటెండర్ కమ్ డ్రైవర్ ఉంటారు. 1962 నంబరుకు ఫోన్ చేస్తే వెంటనే వాహనం నిర్దేశిత ప్రాంతానికి వస్తుంది. పశువుకు హిస్టరెక్టమీ సహా పలు శస్త్రచికిత్సలు, 20 రకాల పేడ పరీక్షలు, 15 రకాల రక్త పరీక్షలు చేసేందుకు వీలుగా 54 రకాల పరికరాలు, మినీ ఫ్రిజ్ ఈ వాహనంలో ఉంటాయి. ప్రతి అంబులెన్సులో మొత్తం రూ.35 వేల విలువైన ఎనిమిది రకాల మందుల్ని అందుబాటులో ఉంచాలి. కదల్లేని స్థితిలో ఉన్న పశువులను హైడ్రాలిక్ సాయంతో వాహనంలోకి ఎక్కించి, దగ్గరలోని ఆసుపత్రిలో చికిత్స ఇప్పించి, తిరిగి రైతు ఇంటివద్ద దింపి వెళ్లడం ఈ అంబులెన్సు సేవల ప్రత్యేకత. అందించే సేవల జాబితా గొప్పగా ఉన్నా ఇవేవీ అందుబాటులో ఉండడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**పాడి రైతుల అవస్థలు...**

సంచార పశు ఆరోగ్య సేవ వాహనాలు నెల రోజులకు పైగా నిలిచిపోయాయి. దీంతో పశువులకు ఏదైనా అత్యవసర వైద్యం చేయాల్సి వస్తే ఇబ్బందిగా మారిందని పశు పోషకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వైద్య సేవల కోసం పశు వైద్యశాలల చుట్టూ తిరిగేందుకు ఇబ్బందులు పడాల్సి వస్తోందని వాపోతున్నారు. ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు స్పందించి సంచార పశు ఆరోగ్య సేవ వాహన సేవలను అందుబాటులోకి తేవాల్సిన ఆవశ్యకత ఉంది.

**పశువులకు వ్యాధులతో ఇబ్బందులు**
**నాగేశ్వరరావు, పశు పోషకుడు, మార్కాపురం**

పశువులకు వ్యాధులు వచ్చి ఇబ్బందులు పడుతున్నాం. వాటిని దూర ప్రాంతంలో ఉన్న పశు వైద్యశాలలకు తీసుకురాలేక, నాటు వైద్యాలను, ప్రైవేటు వైద్యులను ఆశ్రయించి డబ్బులు పోగొట్టుకుంటున్నాం. ఒక్కోసారి పశువులే మృత్యువాత పడుతున్నాయి. దీంతో తీవ్రంగా నష్టపోతున్నాం.

**వాహనాలను పునరుద్ధరించాలి**
**కోటేశ్వరరావు, పశు పోషకుడు, త్రిపురాంతకం**

నోరులేని మూగజీవాల పట్ల కూటమి ప్రభుత్వ ప్రజాప్రతినిధులు కనికరం చూపాలి. నిలిచిపోయిన ఎనిమిది సంచార పశు వైద్య వాహనాలను తిరిగి పునరుద్ధరించాలి. పూర్తిస్థాయిలో అనారోగ్యం ఉన్న ప్రతి పశువుకు ఇంటి ముంగిటకు వైద్య సేవలు అందేలా చూడాలి.



# దేశ వ్యాప్త సమ్మె వాయిదా

### సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ చుండూరు రంగారావు




**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 18)**

ఈ నెల 20వ తేదీన జరపాలనుకున్న దేశ వ్యాప్త సమ్మె వాయిదా పడింది. జులై 9న సమ్మె నిర్వహించాలని అఖిలపక్ష కార్మిక సంఘాలు, సంయుక్త కిసాన్ మోర్చా వ్యవసాయ కార్మిక సంఘాలు నిర్ణయించినట్లు సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ చుండూరు రంగారావు తెలిపారు. ఆదివారం స్థానిక సిఐటియు కార్యాలయం నందు అఖిలపక్ష కార్మిక సంఘాలు, సంయుక్త కిసాన్ మోర్చా, వ్యవసాయ కార్మిక సంఘాల ఉమ్మడి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా తలపెట్టిన మే 20 తేది సమ్మె. జులై 9వ తేదీ జరపాలని చెప్పి కేంద్ర కార్మిక సంఘాలు,సంయుక్త కిసాన్ మోర్చా నిర్ణయించాయి. జూలై 9 జరిగే సమ్మెను దేశవ్యాప్తంగా జిల్లా లో అమలు చేయాలని ఉద్యోగులకు కార్మికులకు ప్రజలకి విజ్ఞప్తి చేయడమైనది. ఒకపక్క భారత్ పాకిస్తాన్ యుద్ధం ప్రారంభమై ముగించడం జరిగింది. ఈ నేపథ్యంలో ఉత్తరాది రాష్ట్రాల్లో కొన్ని ఉద్రిక్త వాతావరణం ఉన్న కారణంగా 15వ తేదీ అఖిలపక్ష కార్మిక సంఘాలు సమావేశమై 20వ సమ్మె వాయిదా వేయాలని నిర్ణయించడం జరిగింది. అలానే యుద్ధ వాతావరణం ఉన్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం లేబర్ కోడ్స్ అమలు చేయడంలో వెనకాడటం లేదని ప్రకటించడం జరుగుతుందన్నారు. అలానే అన్ని రాష్ట్రాలకు లేబర్ కోడ్స్ అమలు చేయడానికి విధివిధానాలు తయారు చేయాలని సర్కులర్ జారీ చేయడం జరిగింది. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం చాలా మొండిగా పట్టుదలగా లేబర్ కోడ్స్ అమలు (తరువాయి 4లో...)

# విజయవాడలో "ఎస్ ఎస్ ఎలైట్ కేఫ్ ప్రారంభం

### ఆరోగ్యవంతమైన జీవనశైలికి మంచి ఆరంభం
### రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన
### ఏపి పర్యాటక అభివృద్ధి సంస్థ ఛైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ, సినీనటి అవికా గోర్



**షణ్ముఖ వెలుగు, విజయవాడ, మే18:**

విజయవాడ ఫన్‌టైమ్ క్లబ్ రోడ్డులో "ఎస్ ఎస్ ఎలైట్ కేఫ్ (వేంగంట ప్లాంట్ బేస్డ్ ఫుడ్)"ను ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ పర్యాటక అభివృద్ధి సంస్థ ఛైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ నూకసాని బాలాజీ మాట్లాడుతూ "ఈరోజుల్లో అత్యధికంగా ప్రాసెస్డ్ ఫుడ్, అధిక నూనె, కొవ్వు పదార్థాలు ఉండే ఆహారం తీసుకుంటుండటంతో మధుమేహం, హైపర్‌టెన్షన్, గుండె సంబంధిత వ్యాధుల వంటి ఆరోగ్య సమస్యలు పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో ఆరోగ్యాన్ని కాపాడుకునే తత్వాన్ని కలిగిన ఫైబర్, ప్రోటీన్ అధికంగా ఉండే ప్లాంట్ బేస్డ్ ఫుడ్ అత్యంత అవసరమన్నారు. 'వేంగంట' బ్రాండ్ ద్వారా ప్రారంభించిన ఈ ఎస్ ఎస్ ఎలైట్ కేఫ్‌లో తక్కువ నూనెతో, అధిక పోషకాలతో తీయబడిన పిజ్జాలు, (తరువాయి 4లో...)

**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మే 18)**

రాజధాని అమరావతిలో 58 అడుగుల పొట్టి శ్రీరాములు విగ్రహానికి సీఎం చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారని మంత్రి పొంగూరు నారాయణ వెల్లడించారు. వచ్చే ఏడాది మార్చి 16 వరకు అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతి వేడుకలు నిర్వహిస్తూ ఉండడం సంతోషంగా ఉందన్నారు. నెల్లూరు నగరంలోని పప్పుల వీధి ఎస్బిఎస్ కళ్యాణ మండపంలో శ్రీ పొట్టి శ్రీరాములు మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అమరజీవి 125వ జయంతి వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమానికి అయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.. ముందుగా పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలు వేసి ఆయన నివాళులర్పించారు అనంతరం మంత్రి నారాయణను వ్యాపార సంఘాలు ఘనంగా సన్మానించారుఈ సందర్భంగా ఏర్పాటుచేసిన అమరజీవి ఏవి జీవిత చరిత్ర అందర్నీ ఆకట్టుకుందిమంత్రి నారాయణ మాట్లాడారు అమరజీవి జయంతి ఉత్సవాలు 2025 మార్చి 16 నుండి 2026 మార్చి 16 వరకు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారుఅమరజీవి గాందే వాదని తెలిపారు. (తరువాయి 4లో...)

# రాజధాని అమరావతిలో 58 అడుగుల పొట్టి శ్రీరాములు విగ్రహం ఏర్పాటు

### మంత్రి పొంగూరు నారాయణ



# దేశ వ్యాప్త సమ్మె వాయిదా

చేయాలని చెప్పి చూస్తున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వ విధానానికి వ్యతిరేకంగా జూలై 9నసమ్మె చేసి నిరసన కార్యక్రమం చేపట్టాలని చెప్పి పిలుపునివ్వడం జరిగింది. అలానే 20వ తేదీ దేశవ్యాప్తంగా అన్నిచోట్ల అవకాశం ఉన్నచోట నిరసన కార్యక్రమాలకు పిలుపునివ్వడం జరిగింది .ఒకటి ఎనిమిది గంటల పని దినం నుంచి 12:00 వరకు వస్తుంది రెండోది మహిళల చేత రాత్రిపూట పని చేయించడం జరుగుతుంది. మూడోది పరిశ్రమల తనిఖీ 300 సంఖ్య దాకా కూడా తనిఖీలు లేని పరిస్థితి వస్తుంది. నాలుగోది యూనియన్ల రిజిస్ట్రేషన్ చేసే ప్రక్రియ ఆగిపోతుంది. అలానే కాంట్రాక్ట్ కార్మికుల జీవన పరిస్థితులు మరి దుర్భరంగా తయారైన పరిస్థితి వస్తుందన్నారు. సమ్మె హక్కు పోతుంది. ఇలాంటి ప్రమాదకరమైన లేబర్ కోట్స్ అమల వల్ల భారతదేశంలోని ఉద్యోగ వర్గం కార్మిక వర్గం రైతాంగ వర్గం చాలా నష్టాల్లోకి పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం రమేష్ మాట్లాడుతూ ఈ జిల్లాలో మే 20వ తేదీన ఒంగోలు నగరం మున్సిపల్ పట్టణాలు నియోజకవర్గ కేంద్రాలు పట్టణ ప్రాంతా వాతావరణం మండలాల్లో సభలో ప్రదర్శనలు తెలియజేసి కేంద్ర ప్రభుత్వ విధానానికి వ్యతిరేకంగా నిరసన కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునివ్వడం జరిగింది. ఐఎఫ్టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్ మోహన్ మాట్లాడుతూ మే 20 తేదీన తలపెట్టిన నిరసన కార్యక్రమాల్లో భాగస్వాగంలో అవుతామని తెలియపరచడం జరిగింది. ఏఐయఫ్టియు జిల్లా కార్యదర్శి సాయి మాట్లాడుతూ సమ్మెని వాయిదా వేయటం ఇప్పుడున్న పరిస్థితుల్లో కరెక్ట్ కాదంటూ అఖిలపక్ష కార్మిక సంఘం తీసుకున్న నిర్ణయాన్ని అమలు చేస్తాం అందరితోటి భాగస్వామిగా ఉంటాం ఉద్యోగులని కార్మికుల్ని కదిలిస్తామని తెలపడం జరిగింది సమావేశంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు కాలం సుబ్బారావు, జిల్లా కార్యదర్శి గంటెనపల్లి శ్రీనివాసులు, ఒంగోలు నగర కార్యదర్శి టి మహేష్, ఐఎఫ్టియు జిల్లా నాయకుడు రంగారావు, ఎల్ఐసి డివిజన్ నాయకులు పారా శ్రీనివాసరావు, నాయకులు సారధి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు నెరుసుల వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ మల్లేశ్వర స్వామి దేవస్థానంలో శ్రీ తలా పరమేశ్వరి అమ్మవారి విగ్రహ ప్రతిష్టలో పాల్గొననున్న మాజీ మంత్రి ఆదిములపు సురేష్, దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి




**(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, మే 18)**

మండలంలోని చెరుకూరు గ్రామంలో సోమవారం 12 గంటలకు శ్రీ మల్లేశ్వర స్వామి దేవస్థానంలో శ్రీ తలా పరమేశ్వర అమ్మవారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం జరుగుతుందన్నారు. కార్యక్రమానికి కొండపి నియోజవర్గ వైసీపీ కన్వీనర్, పీఎసి సభ్యులు, మాజీ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్, దర్శి ఎమ్మెల్యే, వైసీపీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేస్తారన్నారు. మండలంలోని అన్ని గ్రామాల వైసీపీ నాయకులు ,కార్యకర్తలు ప్రజాప్రతినిధులు పాల్గొని విజయవంతం చేయాలని మండల వైసీపీ కన్వీనర్ దుద్దుగుంట మల్లికార్జున్ రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

# విజయవాడలో "ఎస్ ఎస్ ఎలైట్ కేఫ్ ప్రారంభం

బర్గర్లు, పానీయాలు అందుబాటులో ఉన్నాయి. తక్కువ నూనెతో చేసిన ఆహారం రుచికరంగా ఉండగలదనే విషయాన్ని ఈ కేఫ్ నిరూపిస్తోందన్నారు. అలాంటి ఆహారం మన శరీరానికి మేలు చేస్తుంది, దైనందిన జీవితంలో చురుకుగా ఉండేందుకు దోహదపడుతుంది" అన్నారు. ఈ ప్రారంభోత్సవంలో సినీ నటి అవికా గోర్, ఏ ఎస్పీ దామోదర్, సిద్దు రెడ్డి, కందగట్ల చంద్రశేఖర్ యాదవ్, మోహన్ యాదవ్, కేఫ్ ప్రొప్రైటర్ సిరాజ్ తదితరులు పాల్గొన్నారు. కేఫ్ నిర్వాహకులు మాట్లాడుతూ "మా లక్ష్యం ఆరోగ్యవంతమైన ఆహారాన్ని అందించడం మాత్రమే కాదు, యువతలో ఆరోగ్యంపై అవగాహన పెంచడం అన్నారు. ప్లాంట్ బేస్డ్ ఫుడ్ ద్వారా ఆరోగ్యం, రుచి రెండింటినీ సమతూకంగా అందించడమే మా కృషి" అని తెలిపారు.





# రాజధాని అమరావతిలో 58 అడుగుల పొట్టి శ్రీరాములు విగ్రహం ఏర్పాటు

మూడుసార్లు జైలుకు కూడా వెళ్లారనితెలుగు రాష్ట్రం కోసం 58 రోజుల నిరాహార దీక్ష చేసి ప్రాణ త్యాగం చేసిన మహనీయులైన కొనియాడారు.. దళితుల ఆలయ ప్రవేశం కోసం పోరాడిన గొప్ప వ్యక్తి అనిఅన్ని తరాలు గుర్తుపెట్టుకోవాల్సిన త్యాగశీలి అని ఆయన తెలిపారు అందులో ఆయన నెల్లూరు జిల్లా వాసి కావడం మనకెంతో గర్వకారణం అని తెలిపారు. రాజధాని లో 58 అడుగుల పొట్టి శ్రీరాములు విగ్రహం ఏర్పాటుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారన్నార 22 ఎకరాల్లో ఇండియాలో బెస్ట్ మార్కెట్ను తొమ్మిదో డివిజన్లో ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఆ మార్కెట్ కూడా పొట్టి శ్రీరాములు మార్కెట్ గా నామకరణం చేస్తారని ఆయన హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్యులందరూ మంత్రి నారాయణకు కృతజ్ఞతలు తెలిపారు.



# కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ డిమాండ్స్ పరిష్కరించాలి

### సమస్యలు పరిష్కారం కోసం

### కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ ఒంగోలులో మానవహారం, భారీ నిరసన ర్యాలీ

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 18)**

కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ న్యాయమైన డిమాండ్‌లు వెంటనే పరిష్కరించాలని, ఆరేళ్లు పనిచేసిన కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లను ఆయుష్మాన్ భారత్ నిబంధనలు ప్రకారం క్రమబద్ధీకరించాలని కోరుతూ ఒంగోలు కలెక్టరేట్ వద్ద చర్చ్ సెంటర్లో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ 20వ రోజు సమ్మెలో భాగంగా మానవహారం, భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. తమకు న్యాయం చేయాలని, తమ డిమాండ్లపై చర్చించేందుకు చర్చలకు ప్రభుత్వం ఆహ్వానించాలని వారు నినాదాలు చేశారు. అనంతరం ఆంధ్ర ప్రదేశ్ మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి బిర్రు సందీప్ కుమార్, రాష్ట్ర కోఆర్డినేటర్ వినోద్ కుమార్ నాయక్ మాట్లాడుతూ శ్రమకు తగిన వేతనం ఇవ్వడంలేదని వాపోయారు. 40 వేలు అని చెప్పి సర్కులర్ ఇచ్చి కానీ 25 వేలు మాత్రమే వేతనం ఇస్తున్నారన్నారు. గ్రామీణ కొండ ప్రాంతాలలో సెల్ ఫోన్ నెట్వర్క్ లేనిచోట పనిచేస్తుంటే ఎఫ్ఆర్ఎస్ అని చెప్పి కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ కు మాత్రమే జీతాలు కట్ చేస్తున్నారని వాపోయారు. గత ప్రభుత్వంలో ఎన్‌హెచ్ఎం ఉద్యోగులు అందరికి జీవో నెంబర్ 64 తో ఇచ్చిన 23 శాతం హైక్ వెంటనే అమలు పరచాలని కోరారు.

సంవత్సర కాలంగా పెండింగ్లో ఉన్న ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌ల అద్దె బకాయిలను వెంటనే చెల్లించాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పది వేల మంది కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్‌గా గ్రామీణ, కొండా ప్రాంతాలతో పాటు మారుమూల గ్రామాలలో సేవలు అందిస్తున్నామని, ఒక్కో జిల్లా పరిధిలో 500 మంది వరకు పనిచేస్తున్నట్లు తెలిపారు. ఇందులో 8 నుండి 9 వేల మంది మహిళలు పనిచేస్తున్నామన్నారు. మహిళ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లకు వారికి భద్రత కల్పించకుండా రాత్రి 8 గంటలకు ఎఫ్ఆర్ఎస్ వేయమని ఆజ్ఞలు జారీ చేయడం చాలా బాధాకరమని తెలియజేశారు. ఢిల్లీ హైదరాబాద్ లాంటి నగర్ నగరాలలో లైంగిక వేధింపులకు ఎక్కువ జరుగుతుంటే గ్రామీణ ప్రాంతాలలో భద్రత లేని చోట పొలాలలో ఊరి బయట ఉన్న ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్లలో 24 గంటలు ఎలా ఉండాలి అని మహిళ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు వాపోయారు... గత ఆరేళ్ల నుంచి గ్రామీణ,కొండ ప్రాంత ప్రజల ఆరోగ్య సేవలు చేస్తూ ఎంతో నాణ్యమైన వైద్య సేవలు అందిస్తూ వారికి క్యాన్సర్ స్క్రీనింగులు, స్క్రీనింగ్‌లు, టెలిమెడిసిన్ సేవలు, చిన్నపిల్లలకు గర్భవతులకు 12 రకాల సేవలు అలాగే 14 రకాల డయాగ్నోస్టిక్ టెస్టులు చేస్తున్నటువంటి కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లపై చిన్న చూపు తగదని ప్రభుత్వం వారు దయ చూపాలని మండుటెండలో తారు రోడ్డుపై మోకాళ్ళపై నిలబడి వేడుకున్నారు. తమ సమస్యల ను ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్, ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్‌లు తమ సమస్యలను పరిష్కరించాలని వేడుకున్నారు. రద్దు చేసి ఈపిఎఫ్‌ఓను పునరుద్దించాలని డిమాండ్ చేశారు. అలాగే ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్లను శుభ్రం చేయడానికి కంటిజెంట్ వర్కర్ ఏర్పాటు చేయాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా లోని 538 కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్‌లు, ఎన్‌సీడీసీడీ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మంగళగిరి రాజేష్, రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ నెంబర్ శ్రీకాంత్, జిల్లా సెక్రెటరీ గంట ప్రసన్న ,జిల్లా ఉప అధ్యక్షురాలు జీవన్ జ్యోతి, పసుపులేటి శైలజ, దీప్తి, కామేష్, రామాంజనేయులు పాల్గొన్నారు.




# శ్రీగిరిలో భక్తి శ్రద్ధలతో శ్రీవారి ఆస్థానం

### శాస్త్రోక్తంగా శ్రవణా నక్షత్ర పూజలు



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 18)**

శ్రవణా నక్షత్రాన్ని పురస్కరించుకుని ఆదివారం సాయంత్రం ఒంగోలులోని కుర్తాళం శ్రీ సిద్ధేశ్వరీ పీఠ పాలిత శ్రీగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో శ్రీవారి ఆస్థానం కార్యక్రమాన్ని భక్తి శ్రద్ధలతో సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. దేవస్థానం అర్చకులు వేద పండితులు శ్రీవారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. సువర్ణ అష్ట దళ పద్మ పాదార్చనలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నాద నీరాజనం, చతుర్వేద పారాయణ, విష్ణు సహస్ర నామ పారాయణతో పాటు భారత భాగవత భగవద్గీత రామాయణ శ్లోకాలను గానం చేసారు. గాయకురాలు బొల్లాపల్లి వెంకట ఫణిదీప్తి అన్నమయ్య సంకీర్తనలను మృదు మధురంగా ఆలపించి భక్తులను అలరించారు. శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి, ఆర్జిత సేవల ధర్మకర్త ఆలూరు సుశీలా దేవి, కార్య నిర్వహణ ధర్మకర్త సి వి రామకృష్ణారావు, ధర్మకర్తలు ఆలూరు వేంకటేశ్వర రావు, ఆలూరు లక్ష్మీ కుమారి తదితరులు పర్యవేక్షించారు. శ్రీగిరి దేవస్థానం నిర్వాహకులు భక్తులకు శ్రీవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.



# నెల్లూరు గోమతీనగర్‌లో జరిగిన సిటీ నియోజకవర్గ మినీ మహానాడుకు విశేష స్పందన



**నగర నలుమూలల నుంచి తరలివచ్చిన టీడీపీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు**
**పసుపుమయంగా మారిన మినీ మహానాడు ప్రాంగణం**
**తెలుగు తమ్ముళ్లలో నూతన జోష్**
**పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన మంత్రి నారాయణ**
**జ్యోతి ప్రజ్వలన చేసి పార్టీ జెండా ఆవిష్కరించిన మంత్రి**
**మినీ మహానాడులో అభివృద్ధి పనులపై ఏడు ప్రతిపాదనలు చేసిన టీడీపీ నేతలు**







**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మే 18)**

కార్యకర్తల శ్రమతోనే టీడీపీ గెలుపు సాధ్యమైందని పొంగూరు షరిణి అన్నారు. చరిత్రలో నిలిచిపోయేలా మా నాన్నను అఖండ మెజారిటీతో సిటీ వాసులు గెలిపించారు. అందరి సహకారంతో మా నాన్న నారాయణ నెల్లూరు ను స్మార్ట్ సిటీ గా మారుస్తారు. ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తారు. సీఎం చంద్రబాబు పాలనలో సింహపురికి మంచిరోజులు వచ్చాయన్నారు. కార్యకర్తలకు మా కుటుంబం ఎప్పుడూ అండగా ఉంటుందని డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ అన్నారు. అందరూ హామీలిస్తారు, అవసరం తీరాక గాలికి వదిలేస్తారు. అందగా నిలిచిన కార్యకర్తలకు ఏడాదికి పదికోట్ల సొంత నిధులు ఇస్తున్న గొప్ప వ్యక్తి నారాయణ అన్నారు. కార్యకర్తలు ఆర్ధికంగా ఎదిగేందుకు మంత్రి నారాయణ కృషి చేస్తున్నారని నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి అన్నారు. మంత్రి నారాయణతో నాకు 30 ఏళ్ల పరిచయం ఉంది. అయన ఇంత గొప్ప నాయకులు అవుతారని అనుకోలేదు. ప్రజోపయోగమైన నిర్ణయాలతో జనం గుండెల్లో మంత్రి పదిలమైన స్థానం సంపాదించారన్నారు. రాష్ట్రాన్ని దోచుకొని వైఎస్సార్సీపీ అప్పుల పాలు చేసి వెళ్ళిందని ఆరోపించారు. రాష్ట్రానికి ఇప్పుడు సీఎం చంద్రబాబు ఆపద్బాంధవుడిగా మారారు. అయన పాలనలో అన్ని వ్యవస్థలూ గాడిన పడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్ర వక్స్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ కార్యకర్తలంటే మంత్రి నారాయణకు సైనికులతో సమానం అని పేర్కొన్నారు. పనిచేయించుకొని వదిలేసే రకం కాదు మంత్రి నారాయణ అని అన్నారు. కుటుంబ సభ్యులుగా భావించి అండగా నిలబడే రకం మంత్రి నారాయణ అని కొనియాడారు. అందుకే మంత్రి అంటే కార్యకర్తలకు అలివిగాని అభిమానం అన్నారు. అభివృద్ధికి బ్రాండ్ అంబాసిడర్ మంత్రి నారాయణ అన్నారు. ప్రజాసమస్యల కోసం కోట్ల రూపాయలు వెచ్చిస్తున్న ఏకైక నేత మంత్రి నారాయణ అని పేర్కొన్నారు. రాజకీయాల్లో మంత్రి నడవడిక చూసి చాలా నేర్చుకున్నామన్నారు. నారాయణ మంత్రి కావటం రాష్ట్రానికే అదృష్టంగా భావిస్తున్నామన్నారు. మంత్రి నారాయణ మాట్లాడుతూ క్రమశిక్షణకు టీడీపీ మారుపేరు అన్నారు. మినీ మహానాడులో చేసిన ప్రతిపాదనలన్నీ అమలు చేస్తామన్నారు. 2014లో నెల్లూరు సిటీలో 5250 కోట్లతో అభివృద్ధి పనులు చేసామన్నారు. 2019లో దురదృష్టవశాత్తు టీడీపీ ఓడిపోయిందన్నారు. 2024 ఎన్నికల్లో సిటీ నియోజకవర్గంలో 84 వేల ఇళ్ళు తిరిగామన్నారు. అప్పుడే ప్రజాసమస్యల గురించి తెలుసుకున్నామన్నారు. ప్రజల జీవనశైలిని చూసి అర్థం చేసుకొన్నామన్నారు. పేదల పరిస్థితి చూసి చలించిపోయాయన్నారు. పేదరికం నుంచి వచ్చిన నాకు ఆ ఇబ్బందులు ఎలా ఉంటాయో తెలుసన్నారు. ప్రభుత్వంతో పాటు నా వంతు సహాయం చేయాలని భావించామన్నారు. అనుకున్నట్టుగానే ముందుకు సాగుతున్నానని ధీమా వ్యక్తం చేశారు. 2014-19లో టిడ్కో ఇళ్ళు, అన్నా కాంటీన్‌ల ఏర్పాటు నాకు సంతృప్తి కలిగించిందన్నారు. ఏళ్లతరబడి పరిష్కారంకాని భగత్ సింగ్ కాలనీ వాసులకు శాశ్వత పట్టాలు ఇప్పించటం సంతోషాన్ని ఇస్తోందన్నారు. సిటీలో 5 వేల మందికి ఇంటిపట్టాల సమస్య పరిష్కరిస్తామన్నారు. ఎన్టీఆర్ సుజల స్రవంతి ద్వారా ప్రతి ఇంటికి రెండు రూపాయలకే 20 లీటర్ల మినరల్ వాటర్ అందిస్తామన్నారు. 15 కోట్లతో వీఆర్ సీ హై స్కూల్ ను దేశంలోనే మోడల్ గా తీర్చిదిద్దుతామన్నారు. నిరుపేద పిల్లలకు వీఆర్ సీలో అడ్మిషన్స్ కల్పిస్తామన్నారు. సిటీలో ఏర్పాటు కానున్న ఎంఎస్ఎం ఈ పార్కు ద్వారా 5 వేల మందికి ఉపాధి కల్పిస్తామన్నారు. 52 కోట్లతో పంట కాలువల ఆధునికీకరణ చేస్తామన్నారు. 175 కోట్లతో జాఫర్ సాహెబ్, సర్వేపల్లి కాలువల్లో పూడికతీత పనులు చేపడతామన్నారు. అమృత్ పథకం ద్వారా ప్రతి ఇంటికీ కుళాయి కనెక్షన్ ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ అనూరాధ, మాజీ జెడ్పిటీసీ విజేతారెడ్డి, సిటీ టీడీపీ అధ్యక్షులు మామిడాల మధు, రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు ధర్మవరపు సుబ్బారావు, కార్పొరేటర్లు, నాయకులు, ప్రెసిడెంట్లు, కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.




# ప్రతి ఒక్కరు దేశ భక్తిని అలవర్చుకోవాలి

**(షణ్ముఖ వెలుగు, అద్దంకి, మే 18)**

ఆపరేషన్ సింధూర్ విజయవంతం కావడంతో భారత త్రివిధ దళాలకు, ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి సంఘీభావంగా అద్దంకి పట్టణంలోని గాంధీ బొమ్మ సెంటర్ నుంచి బంగ్లా రోడ్డు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వరకు "తిరంగా ర్యాలీ'ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు కూటమి నేతలు మాట్లాడుతూ పాకిస్థాన్ ఉగ్రవాదులకు ఆపరేషన్ సింధూర్ ద్వారా గుణపాఠం చెప్పిన భరతమాత ముద్దు బిడ్డలు, వీర సైనికుల విజయకేతనానికి సంఘీభావం తెలుపుతూ ర్యాలీ నిర్వహించడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరు దేశ భక్తిని అలవర్చుకోవాలని అన్నారు. భారత ప్రభుత్వ సత్తాను ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో ప్రపంచ దేశాలకు భారత సైన్యం చాటి చెప్పిందన్నారు. దేశంలో ప్రతి పౌరుడు పుట్టినప్పటి నుంచి తుది శ్వాస విడిచే వరకు దేశ భక్తి కలిగి ఉండాలన్నారు. పాకిస్థాన్ అంటే ఉగ్రవాదంతో నిండిపోయిందని ప్రపంచానికి తెలుసన్నారు. అనేక సంధర్భాలలో భారతదేశం బినత్వంలో ఏకత్వాన్ని చాటి చెప్పిందన్నారు. మన ఔనత్వాన్ని విచ్ఛిన్నం చేసేందుకు పాకిస్థాన్ కుట్ర చేసి అనేక పర్యాయాలు భారతదేశంపై దాడి చేసిందన్నారు. అటువంటి సందర్భాల్లో అమాయక పౌరులు బలైయ్యారన్నారు. పహల్గాం దాడిలో భారతమాత ముద్దు బిడ్డలు 27 మంది అమర వీరులు వీర మరణం పొందారన్నారు. ఆపరేషన్ సింధూర్ 17 జవాన్లు అమరవీరులైయ్యారన్నారు. అవసరమైతే ప్రతి ఒక్కరు సైనికులుగా భారతదేశాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. దేశభక్తి నినాదం అయిన వందేమాతరం అంటూ ర్యాలీలో విశేష జనాభా రావడంతో చాలా అభినందనీయమన్నారు. అమరవీరులు ప్రజల గుండెల్లో ఎప్పుడూ ఉండిపోతారన్నారు. ఈ కార్యక్రమంలో అద్దంకి పట్టణ, మండల కూటమి నేతలు, ప్రజా సంఘాల నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# పల్నాడు జిల్లా అండర్ 11 చెస్ జట్ల ఎంపిక

**(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, మే 18)**

పల్నాడు జిల్లా చెస్ డెవలప్మెంట్ అసోసియేషన్, ఆంధ్ర చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పల్నాడు జిల్లాఅండర్-11 చెస్ జట్ల ఎంపిక పోటీలను మాచర్లలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో నిర్వహించారు. ఈ పోటీలలో బాలుర విభాగంలో మొదటి రెండు స్థానాలలో నిలిచిన కె జె మాగ్నస్, ఏ అభినయ్, బాలికల విభాగంలో బి మేఘ శ్రీ, కోమలి, ఓ పుష్పిత లు గెలుపొందారు ఈ నలుగురు ఈనెల 24, 25 తేదీలలో నరసరావుపేటలో జరిగే అండర్ 11 రాష్ట్రస్థాయి పోటీలలో పల్నాడు జిల్లాకు ప్రాతినిధ్యం వహిస్తారని పల్నాడు చెస్ అకాడమీ కోచ్ కిరణ్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కృష్ణవేణి టాలెంట్ స్కూల్ డైరెక్టర్ రామకృష్ణ మాట్లాడుతూ చిన్నతనం నుంచే చదరంగం నేర్చుకోవడం వల్ల ప్రతి పని మీద ఏకాగ్రత అనేది ఉంటుంది అని, తద్వారా చదువు కూడా సులభతరంగా అర్థం చేసుకోవచ్చు అని ప్రతి ఒక్క విద్యార్థి చదువుతో పాటుగా వారికి నచ్చిన విభాగాల్లో ఆటలు, పాటాలు, క్రీడలు, ఇటువంటి వాటిలో పాల్గొనడం ద్వారా అనుకున్న గోల్ సాధించగలరని తెలిపారు. అనంతరం గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో చెస్ కోచ్ కిరణ్, కృష్ణవేణి టాలెంట్ స్కూల్ డైరెక్టర్స్ రామకృష్ణ, శ్రీధర్ గుప్తా, హరీష్ చంద్ర, ప్రిన్సిపాల్ హనుమంతరావు, యూనివర్సల్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఎ వీరాంజనేయులు, పాఠశాల సిబ్బంది, క్రీడాకారులు, వారి తల్లితండ్రులు పాల్గొన్నారు.



# శాఖ గ్రంథాలయంలో వేసవి శిక్షణ తరగతులు



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, మే 18)

ఉలవపాడు శాఖ గ్రంథాలయంలో వేసవి శిక్షణ తరగతుల్లో భాగంగా ఆదివారం విద్యార్థులతో ముందుగా నీతి కథలు చదివించి, అనంతరం పిల్లల్లో దాగివున్న సృజనాత్మక శక్తి వెలికితీసే క్రమంలో క్యారమ్స్, చెస్ ఆటల ఆడిపించి చివరిగా వారికి స్నాక్స్, డ్రింక్స్ అందజేయటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో 23 మంది విద్యార్థులు పాల్గొన్నారని గ్రంథాలయ పాలకుడు డి. కోటేశ్వరరావు తెలిపారు.



# చిన్నారులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే ఇంటూరి





(షణ్ముఖ వెలుగు, కందుకూరు, మే 18)

కందుకూరు పట్టణం కోవూరు రోడ్డులో నరిశెట్టివారిపాలెం గ్రామానికి చెందిన కామని కృష్ణారావు, వెంకటరత్నం ఆహ్వానం మేరకు మనవళ్ల పంచకట్టు కార్యక్రమానికి హాజరై చిన్నారులు ఆశీర్వదించారు కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు. ఈ కార్యక్రమంలో పట్టణ మాజీ టిడిపి అధ్యక్షులు పిడికిడి వెంకటేశ్వర్లు, కామని కృష్ణారావు, నాగేశ్వరరావు, నాదెళ్ల వెంకట రమణయ్య మాదాల మాల్యాద్రి మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన సోమిరెడ్డి

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మే 18)

పొదలకూరు మండలం మరుపూరు గ్రామంలో ఆదివారం సాయంత్రం అభివృద్ధి పనులకు సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి పనుల్లో నాణ్యత లోపాలు లేకుండా చేయాలని అధికారులు, కాంట్రాక్టర్‌కు సూచించారు.



# ఘనంగా అమరజీవి శ్రీపొట్టి శ్రీరాములు 125వ జయంతి వేడుకలు

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మే 18)

తెలుగు వాడికి ప్రత్యేక రాష్ట్రం కావాలి... అప్పుడే వారి హక్కులను సాధించుకోగలరని... 58 రోజులు మొండి పట్టుదల తో కఠిన నిరాహారదీక్ష చేసి అశువులు బాసిన అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతిని సంవత్సరం రోజులు వేడుకగా జరుపుకోవాలని నిర్ణయించిన కూటమి ప్రభుత్వ నిర్ణయం అమోఘమని జనసేన పార్టీ నాయకులు కిషోర్ గునుకుల తెలిపారు. భాషా ప్రయుక్త రేఖలతో భారత చిత్రపటాన్ని పునః నిర్మించిన శ్రీ పొట్టి శ్రీ రాములు భారత దేశ మెర్కాటర్ అని ప్రపంచ చిత్రపటాన్ని తయారు చేసిన జర్మన్ భౌగోళిక శాస్త్రవేత్త ఫ్లెమిష్ ప్రశంసించారు. అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు గారి 125 వ జయంతిని ఈ సంవత్సరం అంతా ఒక వేడుకలా అన్ని జిల్లాల్లో నిర్వహించాలని కూటమీ ప్రభుత్వం నిర్ణయాలతో నెల్లూరు జిల్లాలోని ఎస్బిఎస్ కళ్యాణ మండపంలో కలెక్టర్,మంత్రి నారాయణ, నుడా చైర్మన్ శ్రీనివాసులు రెడ్డి ,పొల్యూషన్ బోర్డ్ చైర్మన్ దినేష్ , డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, బిజెపి నాయకులు సురేందర్ రెడ్డి తో పాటు జనసేన పార్టీ తరఫున జిల్లా ప్రధాన కార్యదర్శి, నెల్లూరు సిటీ పర్యవేక్షకులు గునుకుల కిషోర్ , కూటమి ముఖ్య నాయకులు పాల్గొన్నారు. అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు 125వ జయంతిని ఈ సంవత్సరం అంతా ఒక వేడుకల అన్ని నియోజకవర్గాన్ని జిల్లాల్లో నిర్వహించాలని కోటమీ ప్రభుత్వం నిర్ణయాలతో నెల్లూరు జిల్లాలోని ఎస్బిఎస్ కళ్యాణ మండపంలో కూటమి నాయకులు, ప్రభుత్వ అధికారులతో జరిగిన సమావేశంలో కలెక్టర్ మంత్రి నారాయణ ఉన్నడా చైర్మన్ శ్రీనివాసులు రెడ్డి కమిషన్ బోర్డ్ చైర్మన్ కోలారెడ్డి దినేష్ , డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ , బిజెపి నాయకులు సురేందర్ రెడ్డితో పాటు జనసేన పార్టీ తరఫున జిల్లా ప్రధాన కార్యదర్శి నెల్లూరు సిటీ సర్వేలో గురుకుల కిషోర్ , కూటమి ముఖ్య నాయకులు పాల్గొన్నారు.పొట్టి శ్రీరాములు జాతీయ నాయకులే..అంతర్జాతీయ ఖ్యాతి గడించిన నాయకులు. వారి స్ఫూర్తిని ముందు తరాలకు అందించాలని పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ చెప్పినన్నిసార్లు మరే నాయకులూ తెలుపలేదన్నారు. వారి స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్తూ జనసేన పార్టీ పదవ ఆవిర్భావ సభకు పొట్టి శ్రీరాములు ఆవిర్భావ సభగా జరిపారన్నారు. అదేవిధంగా డిప్యూటీ సీఎంగా తొలి ప్రసంగం అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్ళే విధంగా మహాత్ముల స్ఫూర్తిని స్పురింపజేసారన్నారు. భావితరాలకు మహాత్ముల స్ఫూర్తిని అందించే విధంగా ఇటువంటి కార్యక్రమాలు చేయడం కుటుంబ ప్రభుత్వానికే చెల్లిందన్నారు. శ్రీరాములు నెల్లూరు జిల్లా వాసులు కావడం మనందరికీ గర్వ కారణమన్నారు. ఆయన పేరు ఎప్పుడు గుర్తు చేసుకున్నా సంతపేటలోని చలమయ్య గుర్తుకొస్తారు.న్యూస్ పేపర్లో గాని మరే ఇతర వ్యాసాలలో గాని నెల్లూరుని శ్రీ పొట్టి శ్రీరాములుగా జిల్లాగా రాయాలని ఒకవేళ ఎవరైనా రాకపోతే వారికి ఫోన్ చేసి మరి తెలిపారు. దురదృష్టవశాత్తు ఆయన మన మధ్యలో లేరు కానీ వారి స్ఫూర్తిని ముందు తరాలకు తెలిసే లాగా నెల్లూరు జిల్లా నుంచి పొట్టి శ్రీరాములు జిల్లాగా ప్రతి ఒక్కరు ఉచ్ఛరించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని తెలిపారు.





# 60 అడుగుల జాతీయ జెండాతో తిరంగా యాత్ర

## పాల్గొన్న యర్రగొండపాలెం టీడీపీ ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్ బాబు

(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం టౌన్, మే 18)

మన భారత సాయుధ దళాల వీరోచిత పోరు ఆపరేషన్ సింధూర్ విజయాన్ని పురస్కరించుకుని యర్రగొండపాలెం పట్టణంలో పార్టీలకు అతీతంగా 60 అడుగుల భారీ జాతీయ జెండాతో తిరంగా యాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు పాల్గొని జెండా ఊపి తిరంగా యాత్ర ర్యాలీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ పాకిస్తాన్ దొంగ బుద్ధిని భారత్ తిప్పికొట్టి విజయాన్ని సాధించినందుకు దేశమంతా గర్విస్తుందని, దేశ ప్రజలందరూ త్రివిధ దళాలకు మద్దతుగా ఉన్నారని గుర్తుచేశారు. కార్యక్రమంలో ప్రజలు, మండల అధికారులు, సచివాలయ సిబ్బంది, నాయకులు, ఎన్‌సీసీ విద్యార్థులు పాల్గొన్నారు.







# అహంకారాన్ని తొలగించే ప్రళయకాల రుద్రుడు వీరభద్ర స్వామి



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 18)

అహంకారాన్ని తొలగించే ప్రళయకాల రుద్రుడు వీరభద్ర స్వామి అని ప్రముఖ ఆధ్యాత్మిక ఉపన్యాసకులు, ప్రకాశం జిల్లా రచయితల సంఘం అధ్యక్షుడు పొన్నూరు వేంకట శ్రీనివాసులు అన్నారు. వైశాఖమాసం పంచమి పుణ్య తిధిని పురస్కరించుకుని శనివారం రాత్రి శ్రీశైల దేవస్థానంలోని ధర్మనిధి వేదికపై "వీరభద్ర విజయం" అనే అంశంపై పొన్నూరు వేంకట శ్రీనివాసులు ఆధ్యాత్మిక ప్రసంగం చేశారు. దక్షుడి అహంకారాన్ని తొలగించడానికి, దక్షయజ్ఞం ధ్వంసం చేయటానికి ఆవిర్భవించిన మూర్తి వీరభద్రుడు అని అన్నారు. శ్రీశైలం పుణ్యక్షేత్రానికి వచ్చే వేలాదిమంది భక్తులను, క్షేత్రాన్ని రక్షించేందుకు బయలు వీరభద్రుడిగా, శ్రీశైలం క్షేత్రపాలకుడిగా కొలువుతీరి ఉన్నాడని అన్నారు. శివ దూషణ చేయడం, శివదూషణ వినటం కూడా పాపమని శివ దూషణకు పాల్పడిన దక్షుడి శిరస్సుని ఖండించి దేవతలందరికీ ఆరాధ్యుడు, పూజ్యుడు వీరభద్రుడు అయ్యాడని అన్నారు. వీరభద్రుడి చరిత్ర చదవడం వినడం మోక్షదాయకమని తెలిపారు. మహాకవి పోతన రచించిన వీరభద్ర విజయంలోని అద్భుతమైన పద్యాలతో పొన్నూరు వేంకట శ్రీనివాసులు ఉపన్యాసం ఆద్యంతం ప్రేక్షకులను మంత్ర ముగ్దలను చేసింది. అనంతరం ఉపన్యాసకులు పొన్నూరు వేంకట శ్రీనివాసుని దేవస్థానం నాట్యాచార్యులు శ్రీసాయి స్వామివారి శేష వస్త్రం, ప్రసాదం, ప్రశంసాపత్రంతో ఘనంగా సత్కరించారు. ఉపన్యాసకులు పొన్నూరు వేంకట శ్రీనివాసులును శ్రీశైల దేవస్థానం ఈవో శ్రీనివాసరావు పిఆర్ఓ టి శ్రీనివాసులు, శ్రీశైల ప్రభ ఎడిటర్ అనిల్ కుమార్ అభినందించారు.







# ఉగ్రవాదులకు కోలుకోలేని దెబ్బ కొడతాం

## రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ





(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మే 18)

అమాయక ప్రజల ప్రాణాలను పొట్టన పెట్టుకున్న ఉగ్రవాదులకు కోలుకోలేని దెబ్బ కొడతామని చెప్పిమరీ ముష్కరుల పీచమణిచిన భారత ప్రధానికి, సైన్యానికి దేశప్రజలు అండగా ఉండాలని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ పిలుపునిచ్చారు. ఆదివారం నెల్లూరు నగరంలో వేలాది ప్రజలు మనం సైతం దేశం కోసం అంటూ జాతీయ పతాకాలు చేతబూని భారత్ మాతాకీ జై అని నినదిస్తూ వీఆర్సీ సెంటర్ నుండి గాంధీ విగ్రహం వరకు భారీ తిరంగా ర్యాలీ నిర్వహించారు. కూటమి పార్టీల నాయకులు తోడుగా యువకులు, విద్యార్థులు, మాజీ సైనికులు, వివిధ వర్గాల ప్రజలు వేయి అడుగుల త్రివర్ణ పతాకంతో ప్రదర్శన నిర్వహించారు. వందేమాతరం నినాదంతో వి ఆర్ సి సెంటర్ మార్మోగింది. అనంతరం గాంధీ విగ్రహం వద్ద మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడుతూ 26 మంది అమాయక పౌరులను పొట్టన పెట్టుకున్న ఉగ్రవాదులకు కోలుకోలేని దెబ్బ కొడతామని ఆ రోజే భారత ప్రధాని చెప్పినట్లుగానే అతి తక్కువ సమయంలో ఉగ్రవాద శిబిరాలను ధ్వంసం చేశారన్నారు. ఆపరేషన్ సింధూర్ పేరుతో చేపట్టిన భారత సైన్యం పరాక్రమాన్ని ప్రపంచమంతా చూసిందన్నారు. ఉగ్రవాదులకు, వారికి మద్దతుగా నిలిచే వారికి సరైన గుణపాఠం నేర్పిందన్నారు. పాకిస్తాన్ వెన్నులో వణుకు పుట్టించిన త్రివిధ దళాల జవానులు అనిర్వచనీయమైన విజయం సాధించారని కొనియాడారు. అలాగే భారతదేశాన్ని ప్రపంచంలోనే అగ్రభాగాన నిలపాలని కృషి చేస్తున్న భారత ప్రధానికి ఉగ్రవాదంపై పోరులో ప్రపంచంలోని అన్ని దేశాలు సంఘీభావం తెలిపాయన్నారు. దేశం కోసం ప్రాణాలర్పించిన అమరవీరులను భారత ప్రజలందరూ ఎప్పటికీ గుర్తుంచుకుంటారని తెలియజేస్తూ వారికి ఘన నివాళి అర్పించారు.

### భారత్ జోలికొస్తే తాటతీస్తాం

నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ భారతదేశం ఉగ్రవాదాన్ని ప్రోత్సహించదని, తనుకు తానుగా మరొకరి జోలికి వెళ్ళదని, కానీ తమ జోలికి వస్తే తాట తీస్తామని భారత సైన్యం నిరూపించిందన్నారు.

### విధ్వంసాలకు చిరునామా పాకిస్తాన్

ఆర్టీసీ జోనల్ చైర్మన్ సురేష్ రెడ్డి మాట్లాడుతూ భారతదేశం శాంతికాముక దేశమని చేసిన చరిత్ర ఎన్నడూ లేదన్నారు. సమయంలో విధ్వంసాలకు చిరునామాగా పాకిస్తాన్ మిగిలిపోయింది అన్నారు. భారత సైనిక శక్తి ఆపరేషన్ సింధూర్ ద్వారా ప్రపంచానికి తెలిసిందన్నారు. తిరంగా ర్యాలీలో కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, జిల్లా సైనిక సంక్షేమ అధికారి హరికృష్ణ, మాజీ సైనికోద్యోగులు శ్యాంప్రసాద్, కళాధర్, రత్నయ్య, కూటమి నేతలు నూనె మల్లికార్జున్ యాదవ్, గనుకుల కిషోర్, అశేష ప్రజలు పాల్గొన్నారు.




# పలు వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే తాటిపర్తి





(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, మే 18)

మండలంలోని కలనూతల, పెద్దారవీడు, వైడీ పాడు, మద్దలకట్ట పల్లు గ్రామంలో ఆదివారం యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ పర్యటించి పల్లు వివాహ కార్యక్రమాలలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు వై.పాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి వెంకట నారాయణ రెడ్డి, జెడ్పీటీసీ చలమారెడ్డి, సోషల్ మీడియా కన్వీనర్ శివ కృష్ణా రెడ్డి, ఇంటెల్ ఎక్స్ అధ్యక్షుడు ఆదినారాయణ యాదవ్, కృష్ణారెడ్డి, సేనా రెడ్డి, వజ్రాల ఆదిరెడ్డి, సర్పంచ్‌లు రమేష్, దుగేం దినేష్, కిరానాయక్, వెంకట్ రెడ్డి, ఎంపీటీసీ గుండా రెడ్డి , వేంకటేశ్వర రెడ్డి, అల్లు వేంకటేశ్వర రెడ్డి, వెంకట్ రెడ్డి, రమణారెడ్డి, సోషల్ మీడియా కన్వీనర్ శాంతి నాగార్జున రెడ్డి, ముత్యాలయ్య, సహా దేవుడు, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# దేశభక్తి ఉప్పొంగేలా తిరంగా ర్యాలీ






(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మే 18)

ఆపరేషన్ సింధూర్ విజయాన్ని గర్విస్తూ భారత సైనికుల పరాక్రమ వీరత్వాన్ని కొనియాడుతూ...దేశభక్తికి ప్రతీకగా ఆత్మకూరు చరిత్రలో నిలిచేలా తిరంగా యాత్ర కొనసాగింది. తిరంగా యాత్రను తొలుత రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ప్రారంభించారు. భారతదేశం కోసం ప్రాణాలర్పించిన యుద్ధ వీరుడు మురళీ నాయక్‌కు జోహార్లు అర్పిస్తూ తిరంగా యాత్రలో మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ముందుకు సాగారు. ఆత్మకూరు నియోజకవర్గ ప్రజలు, యువత, ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, మహిళలు, అధికారులు, వేలాదిగా తరలివచ్చారు. పార్టీలకు అతీతంగా... అందరి జెండా ఒకటే జాతీయ జెండా అని నినదించారు. మనమంతా ఒకటే అందరూ భారతీయులనే దేశభక్తి ఉప్పొంగేలా భారత జాతీయ పతాకాన్ని రెపరెపలాడిస్తూ....తిరంగా యాత్ర . కొనసాగింది. ప్రతి ఒక్కరూ త్రివర్ణ పతాకాలు చేతబట్టి ముందుకుసాగగా...భారత్ మాతాకీ జై... వందేమాతరం నినాదాలతో ఆత్మకూరు పట్టణం మారుమోగింది. ఆత్మకూరు మున్సిపల్ కార్యాలయం నుంచి సోమశిలరోడ్డు, బిఎస్ఆర్ సెంటర్, బస్టాండు మీదుగా సత్రం సెంటర్ వరకు తిరంగా యాత్ర సాగింది. ఉగ్రవాదులపై విరోచితంగా పోరాడిన సైనికులకు యావత్ భారతదేశం అండగా వుంటుందనే భరోసా ఇస్తూ దేశ ఔన్నత్యాన్ని... భారతీయుల ఐక్యమత్యాన్ని చాటుతూ తిరంగా యాత్ర సాగింది.



# అందనంత ఎత్తుకు ఆర్థిక వ్యవస్థ

## పాకిస్థాన్ జీడీపీని అధిగమించే అవకాశం

### బలపడుతున్న తమిళనాడు స్థూల రాష్ట్ర దేశీయోత్పత్తి



**(షణ్ముఖ వెలుగు, ఢిల్లీ,మే 18)**

పాకిస్థాన్ స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ)ని అధిగమించే ఆర్థిక వ్యవస్థ తమిళనాడులో బలపడుతోంది. ఇక్కడి స్థూల రాష్ట్ర దేశీయోత్పత్తి (జీఎస్‌డీపీ) పాకిస్థాన్‌ను అవలీలగా దాటేలా ఉందని తాజాగా విడుదలైన పలు నివేదికలు చెబుతున్నాయి. దీన్ని బట్టి రాష్ట్ర ఆర్థికాభివృద్ధి ఏ స్థాయిలో ముందుకెళ్తోందో అంచనా వేయవచ్చు.ఈనాడు-చెన్నై: తాజాగా విడుదలైన ప్రపంచబ్యాంకు గణాంకాల ప్రకారం పాకిస్థాన్ దేశానికి సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. 2023-24 ఆర్థిక సంవత్సరానికి ఆ దేశ జీడీపీ 338 బిలియన్ డాలర్లుగా ఉంది. అదే ఆర్థిక సంవత్సరానికి తమిళనాడు జీఎస్‌డీపీ ఆ దేశానికి అత్యంత దగ్గరగా ఉంది. ఆ కోణంలో చూస్తే.. పాకిస్థాన్‌ను అధిగమించేందుకు ఇంకో 9 బిలియన్‌డాలర్ల అవసరముంది. 2023-24కు తమిళనాడు జీఎస్‌డీపీ 329 బిలియన్ డాలర్లకు వెళ్లినట్లు రిజర్వ్‌బ్యాంకు నివేదిక ఆధారంగా తెలుస్తోంది.

**ఎప్పుడో దాటిన మహారాష్ట్ర**

భారత్‌లో పాకిస్థాన్ జీడీపీని మించిపోయిన రాష్ట్రాల జాబితాలో మహారాష్ట్ర ఒక్కటే ఉంది. ఈ రాష్ట్రం 2009-10 ఆర్థిక సంవత్సరంలోనే పాకిస్థాన్‌ను వెనక్కి నెట్టే ఆర్థిక వ్యవస్థను సాధించింది. ఇప్పటికీ ఆ రాష్ట్రం అదే దూకుడుతో వెళ్తోంది. మహారాష్ట్ర ఘనత సాధించిన 14ఏళ్ల తర్వాత పాకిస్థాన్‌కు దీటుగా తమిళనాడు ఆర్థికాభివృద్ధి సాధించింది. 2024-25 ఆర్థిక సంవత్సరానికి కేంద్ర ప్రభుత్వం విడుదలచేసిన గణాంకాల ప్రకారం.. దేశంలో ఆర్థికాభివృద్ధి రేటు పరంగా తమిళనాడు ఇతర రాష్ట్రాలకన్నా ముందుంది. ఏకంగా మహారాష్ట్రను సైతం అధిగమించేలా 9.69శాతం వృద్ధి రేటు సాధించింది. ఈ లెక్కన పాకిస్థాన్ ఆర్థిక వ్యవస్థను 2024-25లో అవలీలగా దాటే అవకాశాలు పుష్కలంగా ఉన్నట్లు ఆర్థికవేత్తలు అంచనా వేస్తున్నారు. అధికారిక గణాంకాలు వచ్చిన తర్వాత ఈ విషయంలో మరింత స్పష్టత వచ్చే అవకాశముంది.

**తలసరిలో ముందు**

పాకిస్థాన్ జీడీపీ తలసరి వాటా 2023-24 ఆర్థిక సంవత్సరానికి 1680డాలర్లుగా ఉంది. అంటే.. రూ.1,43,809 అన్నమాట. అదే తమిళనాడు ఆర్థికస్థితి చూస్తే.. ఇక్కడి బడ్జెట్ గణాంకాల ప్రకారమే.. 2023-24 నాటికి రూ.3,50,695గా ఉంది. ఆ ఆర్థిక సంవత్సరానికి పాక్‌తో పోల్చితే తమిళనాడు ఏకంగా 2.43రెట్లు అధికంగా ఉంది.

**ఎగుమతుల్లో దూకుడు**

రాష్ట్రంలో సరకుల ఎగుమతి విలువ గత నాలుగేళ్లలో రెట్టింపు అయినట్లుగా రాష్ట్ర ప్రణాళిక సంఘం ఇచ్చిన గణాంకాల్లో స్పష్టమవుతోంది. 2020-21లో ఇది 26.15 బిలియన్ డాలర్లుగా ఉండగా, 2024-25కు 52.07 బిలియన్‌డాలర్లకు పెరిగింది. మరోపక్క ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తుల ఎగుమతిలో తిరుగులేని స్థానాన్ని తమిళనాడు సాధించింది. తాజాగా ముగిసిన ఆర్థిక సంవత్సరానికిగానూ ఏకంగా 14.6 బిలియన్‌డాలర్ల మేర ఎగుమతులు సాగాయి. 2020-21తో పోల్చితే ఈ రంగంలో 9రెట్ల మేర పెరిగాయి.

# అమెరికాలో భారత మామిడికి అడ్డంకులు... కోట్ల రూపాయల సరుకు ధ్వంసం!

**అమెరికాలో 15 భారత మామిడి కంటైనర్ల తిరస్కరణ**
**ఇర్రేడియేషన్ పత్రాల్లో లోపాలే ప్రధాన కారణం**
**ఎగుమతిదారులకు సుమారు 5 లక్షల డాలర్ల (దాదాపు రూ.4.15 కోట్లు) నష్టం**
**తిరిగి భారత్ పంపేందుకు ఖర్చు అధికం, పండ్లను అక్కడే ధ్వంసం చేసిన వ్యాపారులు**



**(షణ్ముఖ వెలుగు, ఢిల్లీ,మే 18)**

భారతదేశం నుంచి అమెరికాకు ఎగుమతి అయిన మామిడి పండ్లు పత్రాల్లో లోపాల కారణంగా తిరస్కరణకు గురయ్యాయి. సుమారు 15 కంటైనర్ల మామిడి పండ్లను అమెరికా అధికారులు వెనక్కి పంపారు. తప్పనిసరిగా చేయించాల్సిన ఇర్రేడియేషన్ ప్రక్రియకు సంబంధించిన డాక్యుమెంటేషన్‌లో పొరపాట్లు ఉన్నాయని వారు పేర్కొన్నారు. ఈ పరిణామంతో భారత ఎగుమతిదారులు సుమారు 5 లక్షల డాలర్లు (దాదాపు రూ.4.15 కోట్లు) నష్టపోయారని అంచనా. పండ్లను వెనక్కి రప్పించేందుకు అయ్యే ఖర్చు అధికంగా ఉండటంతో, వ్యాపారులు వాటిని అమెరికాలోనే ధ్వంసం చేయాల్సి వచ్చింది.

**డాక్యుమెంటేషన్‌లో పొరపాట్లే కారణం :** లాస్ ఏంజిల్స్, శాన్ ఫ్రాన్సిస్కో, అట్లాంటా వంటి పలు అమెరికా విమానాశ్రయాల్లో ఈ మామిడి పండ్ల షిప్‌మెంట్లను నిలిపివేశారు. మే 8, 9 తేదీల్లో ముంబైలో ఈ మామిడి పండ్లకు ఇర్రేడియేషన్ ప్రక్రియ పూర్తిచేశారు. అయితే, ఈ ప్రక్రియకు సంబంధించిన పత్రాల్లో (ముఖ్యంగా పీపీక్యూ203 ఫారంలో) తప్పులు దొర్లాయని అమెరికా అధికారులు గుర్తించినట్లు ఒక ఆంగ్ల పత్రిక నివేదించింది. పండ్లలో పురుగులు ఉన్నందువల్ల కాకుండా, కేవలం నిర్వాహణ లోపాల వల్లే ఈ సమస్య తలెత్తినట్లు తెలుస్తోంది. ఇర్రేడియేషన్ అనేది పండ్లలోని కీటకాలను నిర్మూలించి, వాటి నిల్వ కాలాన్ని పెంచడానికి ఉపయోగించే ప్రక్రియ.

"పీపీక్యూ203 ఫారం సరిగ్గా జారీ చేయనందున" సరకును తిరస్కరించినట్లు అమెరికా కస్టమ్స్ అండ్ బోర్డర్ ప్రొటెక్షన్ తమకు తెలిపిందని ఓ ఎగుమతిదారు వాపోయారు. "సరకును వెనక్కి పంపాలి లేదా ధ్వంసం చేయాలి. దీనికి అయ్యే ఖర్చును అమెరికా ప్రభుత్వం భరించదు" అని యూఎస్‌డీఏ స్పష్టం చేసినట్లు ఆయన తెలిపారు.

**ఎగుమతిదారుల ఆవేదన :** నవీ ముంబైలోని ఇర్రేడియేషన్ కేంద్రంలో అమెరికా వ్యవసాయ విభాగం (యూఎస్‌డీఏ) ప్రతినిధి పర్యవేక్షణలోనే ఈ ప్రక్రియ జరుగుతుంది. అమెరికాకు మామిడి పండ్ల ఎగుమతికి అవసరమైన పీపీక్యూ203 ఫారంను కూడా ఆయనే ధ్రువీకరించాలి. "ఇర్రేడియేషన్ కేంద్రంలో జరిగిన పొరపాట్లకు మేం నష్టపోవాల్సి వస్తోంది" అని ఒక ఎగుమతిదారు ఆవేదన వ్యక్తం చేశారు.

మే 9-11 తేదీల మధ్య లాస్ ఏంజిల్స్ విమానాశ్రయంలో తన సరకును నిలిపివేసి, ఆ తర్వాత ధ్వంసం చేయాలని ఆదేశాలు అందుకున్న మరో ఎగుమతిదారు మాట్లాడుతూ, "తప్పనిసరి ఇర్రేడియేషన్ చికిత్సకు సంబంధించిన నిబంధనలు పాటించలేదని మాకు తెలిపారు. ఇది పూర్తిగా అవాస్తవం. ఇర్రేడియేషన్ ప్రక్రియ పూర్తయిన తర్వాతే మాకు పీపీక్యూ203 ఫారం ఇచ్చారు. యూఎస్‌డీఏ అధికారి జారీ చేసిన ఆ ఫారం లేకుండా ముంబై విమానాశ్రయంలో మామిడి పండ్లను విమానంలోకి ఎక్కించడానికి కూడా అనుమతించరు కదా?" అని ఆయన ప్రశ్నించారు.భారతదేశ మామిడి పండ్లకు అమెరికా ప్రధాన ఎగుమతి మార్కెట్ కావడంతో, ఈ ఘటన వాణిజ్య సంబంధాలపై ప్రభావం చూపే అవకాశం ఉంది. ఈ సమస్యపై, ప్రభావితమైన మామిడి పండ్ల పరిమాణం, పత్రాల్లోని లోపాల గురించి అడిగినప్పుడు, వ్యవసాయ, ప్రాసెస్ చేసిన ఆహార ఉత్పత్తుల ఎగుమతి అభివృద్ధి అథారిటీ (అపెడా) ఛైర్మన్ కార్యాలయం స్పందిస్తూ, "ఈ వ్యవహారం ముంబై వాషిలోని యూఎస్‌డీఏ ఆమోదిత మహారాష్ట్ర రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ బోర్డు (ఎంఎస్ఏఎంబీ) కేంద్రానికి సంబంధించినది. కాబట్టి దీనిపై వారినే వివరణ కోరాలి," అని బదులిచ్చింది. వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ కింద అపెడా పనిచేస్తుంది. అయితే, ఈమెయిల్ ద్వారా వివరణ కోరినప్పటికీ ఎంఎస్ఏఎంబీ నుంచి ఎటువంటి సమాధానం రాలేదు.

# షంషీర్ అలీ బేగ్ కుమారుడు వివాహ మహోత్సవంలో పాల్గొన్న ఎంపీ మిథున్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే అన్నా





**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, మే 18)**

హైదరాబాద్ అరుంగర్ క్రాస్ రోడ్డు నందు మెట్రో కన్వెన్షన్‌లో మార్కాపురంకు చెందిన ఏ వన్ గ్లోబల్ ఇంజనీరింగ్ కాలజీ అధినేత, మార్కాపురం మాజీ ఏఎంసి ఛైర్మన్ షంషీర్ అలీ బేగ్ కుమారుడు వివాహ మహోత్సవం ఆదివారం ఘనంగా జరిగింది. ఈ వివాహ వేడుకలకు రాజంపేట పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి, గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే, మార్కాపురం నియోజకవర్గ వైస్సార్సీపీ సమన్వయకర్త అన్నా రాంబాబు, అన్నా తనయుడు కృష్ణచైతన్య, మార్కాపురం మున్సిపల్ ఛైర్మన్ చిర్లంచర్ల బాలమురళీకృష్ణ, మేడా బద్రీనాథ్‌లు హాజరై కాబోయే వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.





# విజయనగరంలో విషాదం.. కారులో ఊపిరి ఆడక నలుగురు చిన్నారుల మృతి

**(షణ్ముఖ వెలుగు,విజయనగరం,మే 18)**

విజయనగరం కంటోన్మెంట్ పరిధిలోని ద్వారపూడి గ్రామంలో విషాదం చోటు చేసుకుంది. కారు లాక్ పడటంలో అందులో చిక్కుకున్న నలుగురు చిన్నారులు ప్రాణాలు కోల్పోయారు.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆదివారం ఉదయం నలుగురు చిన్నారులు ఆడుకునేందుకు బయటకు వెళ్లారు. ఎంతసేపైనా తిరిగి రాలేదు. వారి తల్లిదండ్రులు వెతికినా కనిపించలేదు. చివరికి స్థానిక మహిళా మండలి కార్యాలయం వద్ద ఆగి ఉన్న కారులో నలుగురు చిన్నారుల మృతదేహాలను అక్కడున్నవారు గుర్తించారు.

సరదాగా ఆడుకునేందుకు కారులోపలికి వెళ్లిన తర్వాత.. లాక్ పడటంతో ఊపిరి ఆడక మృతి చెందినట్లు తెలుస్తోంది. మృతులను ఉదయ్ (8), చారుమతి (8), చరిష్మా (6), మనస్విగా గుర్తించారు.వీరిలో చారుమతి, చరిష్మా అక్కాచెల్లెళ్లు. ఒకేసారి నలుగురు పిల్లలు కన్నుమూయడంతో ద్వారపూడిలో విషాద ఛాయలు అలుముకున్నాయి. చిన్నారుల మృతదేహాలను పట్టుకుని తల్లిదండ్రులు, బంధువులు రోధించడం ప్రతి ఒక్కరి హృదయాన్ని ద్రవింపజేస్తోంది.



# మళ్లీ ఉధృతంగా కరోనా వ్యాప్తి... కొత్త వ్యాక్సిన్ కు అమెరికా గ్రీన్ సిగ్నల్




**ఆసియా దేశాల్లో మళ్లీ పెరుగుతున్న కరోనా కేసులు**
**హాంకాంగ్, సింగపూర్‌లలో ఆసుపత్రుల్లో చేరుతున్న వారి సంఖ్య అధికం**
**వ్యాక్సిన్ రోగనిరోధక శక్తి తగ్గడమే కారణమంటున్న నిపుణులు**
**కొత్త వేరియంట్ల వ్యాప్తిపై ఆందోళన**
**ప్రజలు బూస్టర్ డోసు తీసుకోవాలని వైద్య నిపుణుల సూచన**

**(షణ్ముఖ వెలుగు, ఢిల్లీ,మే 18)**

ప్రపంచవ్యాప్తంగా పలు దేశాల్లో, ముఖ్యంగా హాంకాంగ్, సింగపూర్ వంటి ఆసియా దేశాల్లో కరోనా కేసులు మళ్లీ పెరుగుతున్నాయి. గత కొన్ని వారాలుగా ఇన్ఫెక్షన్ల సంఖ్య గణనీయంగా పెరగడమే కాకుండా, ఆసుపత్రుల్లో చేరేవారి సంఖ్య కూడా అధికమవుతుండటం ఆందోళన కలిగిస్తోంది. బ్లూమ్‌బెర్గ్ నివేదిక ప్రకారం, ఈ నగరాల్లో కోవిడ్ కేసులు, ఆసుపత్రి చేరికలు, మరణాలు కూడా పెరుగుతున్నట్లు తెలుస్తోంది.వ్యాక్సిన్ల ద్వారా లభించిన రోగనిరోధక శక్తి క్రమంగా తగ్గడం, వంటి కొత్త వేరియంట్ల వ్యాప్తి దీనికి కారణంగా నిపుణులు భావిస్తున్నారు. దీంతో ప్రజలు ముందుజాగ్రత్తగా కరోనా బూస్టర్ డోసు తీసుకోవాలని, ఫ్లూ మాదిరిగానే కోవిడ్ వ్యాక్సిన్‌ను కూడా పరిగణించాలని సూచిస్తున్నారు. ఈ నేపథ్యంలో, పెరుగుతున్న ముప్పును దృష్టిలో ఉంచుకుని అమెరికా ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ నోవావాక్స్ సంస్థ అభివృద్ధి చేసిన కొత్త వ్యాక్సిన్‌కు ఆమోదం తెలిపింది.

అమెరికాకు చెందిన అంటువ్యాధుల నిపుణుడు డాక్టర్ మార్క్ ఈ రూప్ ప్రకారం, ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ఎల్‌పీ.8.1 వేరియంట్ కారణంగా కేసులు అధికమవుతున్నాయి. నమోదవుతున్న కేసుల్లో సుమారు 70% ఈ వేరియంట్ వల్లేనని, మరో 9% కేసులకు ఎక్స్ఎఫ్‌సీ వేరియంట్ కారణమని ఆయన తెలిపారు. ఒమిక్రాన్ అసలు వేరియంట్ స్థానంలో దాని ఉప వేరియంట్లు వ్యాప్తిలో ఉన్నాయని పేర్కొన్నారు.ఈ కొత్త వేరియంట్లు తీవ్ర ప్రాణాంతకమైనవి కానప్పటికీ, తగ్గిన రోగనిరోధక శక్తి వల్ల సులభంగా వ్యాప్తి చెందుతున్నాయని నిపుణులు చెబుతున్నారు. ఏప్రిల్ నుంచి ఎల్‌పీ.8.1 వేరియంట్ యూకే, ఆస్ట్రేలియా సహా అనేక దేశాల్లో ప్రభావం చూపుతోంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ జనవరిలోనే ఎల్‌పీ.8.1ను 'అండర్ మానిటరింగ్ వేరియంట్'గా గుర్తించింది. ప్రజలు అప్రమత్తంగా ఉంటూ, అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com